నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం
3 డిసెంబర్
2023
పేజీలు 8
గుంటూరు పల్నాడు



## మళ్లీ జనంలోకి టీడీపీ అధినేత
# చంద్రబాబు నాయుడు

- ఈ నెల 10 నుంచి జిల్లాల పర్యటనలు
- ఢిల్లీ వెళ్లి ఈలోగా సీఈసీని కలవాలని భావిస్తున్న టీడీపీ అధినేత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మళ్లీ ప్రజల్లోకి వెళ్తున్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కేసులో అరెస్టయిన తర్వాత ఆయన రాజమండ్రి సెంట్రల్ జైల్లో జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. మధ్యంతర బెయిల్ పై విడుదలయిన తర్వాత ఇంటికే పరిమితమయ్యారు. ఆ తర్వాత ఆయనకు రెగ్యులర్ బెయిల్ మంజూరయింది. హైకోర్టుతో పాటు, సుప్రీంకోర్టు ఆయన రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడానికి అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఆయన జనం బాట పట్టేందుకు సిద్ధమయ్యారు. ఈ నెల 10 నుంచి జిల్లాల పర్యటనలు చేపట్టాలని నిర్ణయించారు. ఈలోగా ఢిల్లీకి వెళ్లి సీఈసీని కలవాలని బాబు భావిస్తున్నారు. ఏపీలో జరుగుతున్న ఓట్ల అక్రమాలపై సీఈసీకి ఫిర్యాదు చేసేందుకు ఆయన ఢిల్లీకి వెళ్లనున్నారు. డిసెంబర్ 6 నుంచి 8వ తేదీ లోపల కలిసేందుకు తనకు సమయం కేటాయించాలని సీఈసీకి లేఖ రాయనున్నారు.



## కొలిక్కి రాని
# జల జగడం..!!

- ఈనెల 6వ తేదీ ఏపీ తెలంగాణ భేటి
- ప్రకటించిన కేంద్ర జల శక్తి శాఖ
- ప్రాజెక్టును స్వాధీనం చేసుకున్న కేంద్ర బలగాలు
- ఏపీ ఇండెంట్ విషయం 4న బోర్డు సమావేశం

**నేటి దినపత్రిక సూర్య పల్నాడు బ్యూరో, విజయపురిసౌత్**

నాగార్జునసాగర్ జల విషయంలో తెలంగాణ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ మధ్య జలజగడం ఇంకా కొనసాగుతూనే ఉంది. గత మూడు రోజులుగా జరుగుతున్న పరిణామాలు కేంద్ర ప్రభుత్వం కు తలనొప్పిగా మారింది. శనివారం నీటి విషయమై ఒక కోలిక్కి వస్తుందని భావించిన నేపథ్యంలో అనేక నాటకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. జలం విషయంలో జట్టలమవుతున్న తరుణంలో ఎన్నికల కౌంటింగ్ కూడా ప్రతిబంధకంగా మారింది.

కేంద్ర ప్రభుత్వం ఈనెల ఆరవ తేదీన సమావేశం కావాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర జల శక్తి శాఖ కార్యదర్శి దీపశ్రీ ముఖర్జీ వీడియో కాన్ఫరెన్స్ లో ఈ విషయం వెల్లడించినట్టు తెలుస్తోంది. అనేక అంశాలపై చర్చించాల్సి ఉందని ఆదరాబాదరగా ఇవి కొలిక్కి వచ్చే సమస్య కాదని ఆయన స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో రెండు రాష్ట్రాల మధ్య నీటి కేటాయింపుల విషయంలో ఏ పరపొచ్చాలు లేకుండా ఉండేందుకు ప్రతి అంశాన్ని సూక్ష్మంగా పరిశీలించి సమావేశం నిర్వహిస్తామని ఆయన వెల్లడించినట్లు తెలుస్తోంది. ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్ నీటి విడుదల విషయంలో పెట్టిన ఇండెంట్ ను పరిశీలించేందుకు ఈ నెల నాలుగో తేదీన కృష్ణ యాజమాన్య బోర్డ్ తుది నిర్ణయం తీసుకుంటుందని కూడా వెల్లడించారు. ఈ వ్యాఖ్యలు ఇలా కొనసాగుతున్న నేపథ్యంలోనే నాగార్జునసాగర్ డ్యాం తన పరిధిలోకి తీసుకున్నాయి. తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ పోలీసులు సమయమనం పాటించాలని కేంద్రం పేర్కొంది. ఇదిలా ఉండగా, బచావత్ ట్రిబ్యునల్ ప్రకారం నీటి కేటాయింపులు జరిగినప్పటికీ కావాలని తెలంగాణ ప్రభుత్వం అడ్డంకులు సృష్టిస్తుందని ఒకవైపు ఆంధ్రప్రదేశ్ ఘోషిస్తుంటే, పాత ఒప్పందాలను పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని సమభాగంలో నీటి కేటాయింపులు ఉండాలని తెలంగాణ ప్రభుత్వం భీష్మించు కూర్చుంది. క్రమంలోనే రెండు ప్రభుత్వాల మధ్య రగడ కొనసాగుతోంది. తొమ్మిదేళ్లుగా ఈ పరిణామాలు చోటుచేసుకుంటున్న అటు తెలంగాణ ,ఇటు ఆంధ్రప్రదేశ్ ఎందుకు ఒక కొలిక్కి రాలేక



మిగతా 3వ పేజీలో



# గ్రామీణ క్రీడలను ప్రోత్సహిద్దాం

**చురుకైన జీవన విధానం సాగించేందుకు క్రీడలు దోహదం**
**జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పిలుపు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించి, గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి తో కలసి ఆడుదాం ఆంధ్ర క్రీడా

మిగతా 3వ పేజీలో

# జగన్నాటకానికి తెరలేపిన జగన్

- నాగార్జునసాగర్ సాక్షిగా జగన్ చిచ్చు పెట్టారు
- సాగునీటి ప్రాజెక్టులపై నోరు మెదపని సీఎం
- హఠాత్తుగా తెలంగాణ ఎన్నికల రోజునే ఈ వివాదం ఏంటి?
- నాగార్జున సాగర్ డ్యామ్ వివాదంపై ధ్వజమెత్తిన టీడీపీ నేత ధూళిపాళ్ల నరేంద్ర



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

రాష్ట్ర నీటి హక్కుల ముసుగులో స్వార్థ ఆర్థిక ప్రయోజనాలే లక్ష్యంగా సాగర్‌పై దండయాత్ర చేశారని టీడీపీ నేత ధూళిపాళ్ల నరేంద్ర ఆరోపించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. “రాజకీయ లబ్ధి కోసమే జగన్ నీటి చిచ్చు పెట్టారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం పోలీసులను జగన్ ఉసిగొలిపారు. డెల్టా రైతులు మొత్తుకున్నా సీఎం జగన్ నోరు మెదపలేదు. హఠాత్తుగా తెలంగాణ ఎన్నికల రోజు జగన్నాటకానికి తెరలేపారు. తెలుగువారి మధ్య చిచ్చుపెట్టడమే జగన్ లక్ష్యమా? రాష్ట్ర సమస్యలపై నాలుగున్నరేళ్లుగా జగన్ ఎందుకు ప్రశ్నించలేదు? ప్రజలను ఇంకెంత కాలం మోసం చేస్తారని ధూళిపాళ్ల ప్రశ్నించారు.

**నాగార్జునసాగర్ సాక్షిగా జగన్ ఆడిన జగన్నాటకం**

అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కృష్ణా జలాల కేటాయింపుల్లో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై కంటితుడుపు చర్యగా కూడా కేంద్రానికి లేఖ రాయని

మిగతా 3వ పేజీలో

## 18వ రోజుకు చేరిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ నిరసన



సత్తెనపల్లి మేజర్ న్యూస్ సత్తెనపల్లి పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ బిల్డింగ్ వద్ద పెన్షనర్లు చేస్తున్న నిరసన కార్యక్రమం శనివారం18వ రోజుకు చేరింది. పెన్షన్ దారులను కలిసి జనసేన సత్తెనపల్లి నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు మద్దతు తెలిపారు. జనసేన పార్టీ తరపున అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని బొర్రా చెప్పారు. బిల్డింగ్ లోని ఆటో మొబైల్ షాప్ ఖాళీ చేయాలని పెన్షన్ దారులు డిమాండ్ చేస్తున్నారు. గత 18 రోజులుగా బిల్డింగ్ ఖాళీ చేయమని, బిల్డింగ్ ముందు టెంట్ వేసి బైఠాయించిన పెన్షనర్లు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు, ఏడో వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పెన్షనర్లు బిల్డింగ్ పెన్షనర్లకి చెందాలని నినాదాలు చేశారు.

## మాచవరం తాసిల్దారు గారి స్పెషల్ క్యాంప్



మాచవరం, మేజర్న్యూస్: మండలం వేమవరం గ్రామంలో నిర్వహిస్తున్న ఓటరు నమోదు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని మండల తాసిల్దార్ ప్రసాద్ గారు పరిశీలించారు ఈ సందర్భంగా తాసిల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు రాష్ట్ర ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు శనివారం ఆదివారం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు కొత్త ఓటర్ నమోదు తో పాటు ఓటరు సవరణ పేర్లు తొలగించుట వంటివి ఈ కార్యక్రమంలో నిర్వహిస్తున్నామన్నారు ఆయా గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవెల్ అధికారులు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు ఈ కార్యక్రమానికి జడ్పిటిసి శివ యాదవ్ గారు హాజరయ్యారు

## అయ్యప్పస్వాములకు సద్ది ఏర్పాటు



నూజండ్ల, మేజర్ న్యూస్ : ఐనవోలు గ్రామానికి చెందిన అయ్యప్ప, శివస్వాములు, భవాణి స్వాములు సంయుక్తంగా శనివారం అయ్యప్పస్వాములకు సద్ది ఏర్పాటు చేశారు. వినుకొండ పట్టణంలోని మార్కాపురం రోడ్డులో వేంచేసియున్న శ్రీ అయ్యప్ప స్వామి గుడి నందు అయ్యప్పస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం సద్ది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఐనవోలు గ్రామ స్వాములందరూ సంయుక్తంగా సద్ది కార్యక్రమానికి వందలాది మంది అయ్యప్ప, శివ, భవాణి, వెంకటేశ్వరస్వాములు, నీలంపాటి అమ్మవారి మాలలుధరించిన స్వాములందరూ హాజరయ్యారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ కార్తీకమాసంలో మాలధారులైన స్వాములకు సద్ది ఏర్పాటు చేయటం ఎంతో పుణ్యప్రధమన్నారు. మాలధారులంతా నిష్టతో మండల దీక్షలను కొనసాగిస్తూ నిత్యం అయ్యప్పనామాన్ని స్మరించాలన్నారు. ఆయా మాలధారులైన స్వాములు దీక్షాకాలమంతయూ నియమనిష్ఠలతో పూర్తిచేసి ఆధ్యాత్మికతను పెంపొందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఐనవోలు గ్రామానికి చెందిన స్వాములు, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఓటు ఉందా... లేదా .. ఓటర్లు పరిశీలించునుకోండి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్న్యూస్: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధంగా కీలకమైందని మన ఓటర్ల జాబితాలో ఉందా....? లేదా...? అని పరిశీలిం చుకోవాల్సిన బాధ్యత మందరిపైన ఉందని జై భీమ్ రావు భారత్ పార్టీ (జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు,న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ పేర్కొన్నారు.శనివారం సత్తెనపల్లి పట్టణం, వాల్మీకి నగర్ పోలింగ్ కేంద్రం ఓటరు జాబితా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ ఓటు ఉందా... లేదా... అని పోలింగ్ కేంద్రాల్లో జాబితాను పరిశీలిం చుకునేందుకు ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ బీఎల్ఓలు అందుబాటులో ఉండేలా ఎన్నికల సంఘం అవ కాశం కల్పించిందని చెప్పారు. ప్రజాస్వామ్య విజయానికి కృషి చేయాలంటే ఎన్నికల్లో ఓటు వేసి సరైన అభ్యర్థిని ఎన్నుకునే ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. కావున జాబితాలో తమ పేరు ఉందో లేదో.. అలాగే కుటుంబ సభ్యుల పేర్లు జాబితాలో లేకపోతే ఫారం-6 అక్కడే దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. ఇంట్లో కుటుంబానికి సంబంధం లేని వ్యక్తుల పేర్లు ఉన్నట్లయితే తొలగించడానికి ఫారం-7, కుటుంబ సభ్యుల పేర్లు వేరే పోలింగ్ బూతుల్లో, ఇంటి నెంబర్లు మార్పు కు ఫారం -8 దరఖాస్తు చేసుకోవాలని ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని అందరూ సద్విని యోగం చేసుకొవాలని ఆయన పిలుపు నిచ్చారు. అనం తరం డబల్ ఎంట్రీలు, మృతుల ఓట్లు తొలగింపు, డోర్ నెంబర్ల, అడ్రస్ మార్పు, నూతన ఓటర్ల చేర్పులు తదితర వివరాలను స్థానిక బివిఎల్ఓ ను ఆయన అడిగి తెలుసుకున్నారు.

# నిమోనియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్న్యూస్: పిల్లల్లో నిమోనియా లక్షణాలు గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని నిమోనియా పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ శనివారం సూచించారు. పల్నాడు జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ రవి ఆదేశాల మేరకు వైద్యాధికారులు బాల అంకమ్మ బాయ్, మహమ్మద్ సాద్, సిరి చందనల ఆధ్వర్యంలో క్రోసూరు మండలం పెరికపాడు తండా అంగనవాడి సెంటర్లో నిర్వహించిన నిమోనియా తదితర శ్వాస సంబంధమైన వ్యాధుల నియంత్రణకు సంబంధించిన సాన్స్ (సోషల్ అవేర్నెస్ అండ్ యాక్షన్ టు న్యూట్రా వైజ్ నిమోనియా సక్సెస్ ఫుల్లీ ) కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బాలింత లకు గర్భిణీ స్త్రీలకు ప్రజలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ ఐదేళ్ల లోపు పిల్లల్లో సంభవించే ప్రాణాంతకమైన వ్యాధుల్లో నిమోనియా తీవ్రమైందని పేర్కొన్నారు. వ్యాధి లక్షణాలు ద్వారా సుల భంగా గుర్తించవచ్చునని ఆయన పేర్కొన్నారు. పిల్లల్లో నిమోనియా తదితర శ్వాస సంబంధ వ్యాధుల నియంత్ర ణకు వైద్య ఆరోగ్య శాఖ శాన్స్ ప్రోగ్రాం ప్రవేశ పెట్టిందని, ఫిబ్రవరి- 2024 నెలాఖరు వరకు వైద్య సిబ్బ ంది స్పెషల్ డ్రైవ్ చేపట్టి ఐదేళ్ల లోపు పిల్లల్లో నిమోనియా లక్షణాలను గుర్తిస్తారని ఆయన అన్నారు. నిమోనియా లక్షణాల్లో ముఖ్య ంగా జలుబు, దగ్గు అధికంగా ఉండి త్వర త్వరగా శ్వాస తీసుకోవడం, శ్వాస తీసుకునేటప్పుడు ప్రక్క ఎము కలు కదలడం, అధిక జ్వరం రావడం, శ్వాస తీసు కునే సమయంలో శబ్దం రావడం, ఏమి తినకపోవడం, ఏమి త్రాగకపోవడం అధికంగా నిద్రపోవడం మొదలైనవి ఈ వ్యాధి లక్షణాల్లో ముఖ్యమైనవని ఆయన అన్నారు. నిమో నియా నుండి సురక్షితంగా ఉండాలంటే బిడ్డ శరీరాన్ని బట్టలతో పూర్తిగా కప్పి ఉంచాలని, ఇంటిలో పొగ లేకుం డా చూసుకోవాలని, కిటికీలు తెరిచి ఉంచటం, చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం ముఖ్యమైనవన్నారు. పుట్టిన బిడ్డకు గంటలోనే మురుపాలు పట్టించాలని, మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ షేక్ అమీర్ అహ్మద్, ఆరోగ్య కార్యకర్త పి. మల్లేశ్వరి, అం గనవాడి కార్యకర్త ఎస్. మాధవి బాయి, షేక్ జరీనా, కె సిహెచ్ వెంకయ్య, జి పూర్ణమ్మ, ఇంద్ర, విజయలక్ష్మి, నిర్మల పాల్గొన్నారు.

# పంట పొలాలకు రాకపోకలను నిరోధించడం దుర్మార్గం: సిపిఎం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి అమరావతి మేజర్ పెద్దకాలువ కుడి వైపురోడ్డు త్రవ్వి , భారీకెడ్స్ పెట్టి పంట పొలాలకు రాకపోకలను నిరోధించడం దుర్మార్గం.. అని సత్తెనపల్లి సీపీఎం పార్టీ ఆరోపించింది. సత్తెనపల్లిలో అమరావతి మేజర్ పెద్దకాలవ కుడివైపు రోడ్డును త్రవ్వటమే కాక భారీకెడ్స్ పెట్టి, రైతులకు పంట పొలాలకు వెళ్లే దారులను ధ్వంసం చేయడం చాలా నీచమైన పని... నిత్యం పంట పొలాలకు వెళ్లే రైతులకు ప్రధాన రహదారిగా ఉన్న కాలవ రోడ్డును జెసిబి లు పెట్టి గుంతల తీయడం, పాడు చేయడం, కెనాల్ అధికారులకు మతిభ్రమించి ఈ పని చేశారని సిపిఎం నాయకులు పేర్కొన్నారు. కాల్వను పాడుచేసిన అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని, ఉన్నత అధికారులు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఒక సామాజిక వర్గ వనభోజనా లను అడ్డుకోవడాని రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు ఆదే శాలతోనే కెనాల్ అధికారులు కాలవను ధ్వంసం చేయ డానికి పూనుకున్నారని రైతులు, ప్రజలు భావిస్తున్నా రన్నారు. ఇటువంటి చర్యలు అంబటి రాంబాబుకి ఉపయోగపడక పోగా ప్రజల్లో చులకన అవుతారని అని వారు హితువు పలికారు. తక్షణమే పాడుచేసిన రోడ్డును చదును చేసి, భారీ కేడ్లను తీసివేయాలని, లేనిపక్షంలో సిపిఎం రైతుల తరపున పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఎం మాజీ పల్నాడు జిల్లా కార్యదర్శి గద్దె చలమయ్య, సత్తనపల్లి పట్టణ, మండల కార్యదర్శి ధరిణి కోట విమల, పెండ్యాల మహేష్, ముప్పాళ్ళ మండల కార్యదర్శి గుంటుపల్లి బాలకృష్ణ, నాయకులు గద్దం సుస్లో, పంతంగి ప్రభాకర్, రామారావు పాల్గొన్నారు.

## జయహెూ జగన్ పాదయాత్రకు ఎమ్మెల్సీ మర్రి సంఘీభావం



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ సి.ఎం. జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని దృఢమైన సంకల్పముతో, విజయనగరం జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ శ్రీ ఇందుకూరి రఘురాజు చేస్తున్న జయహెూ జగనన్న పాదయాత్రకు శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ సంఘీభావం తెలిపారు. శనివారం ఉదయం చిలకలూరిపేట నుంచి 25వ రోజు ప్రారంభమైన పాదయాత్రను నగర శివారు లోని రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద మర్రి రాజశేఖర్ ప్రారంభించారు. కొంతసేపు ఆయనతో పాటు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మర్రి మాట్లాడుతూ మళ్లీ జగన్ సి.ఎమ్ కావడం ఖాయమన్నారు. సంక్షేమ పదకాలు చిత్తశుద్ధితో అమలుచేసి పేదల గుండెల్లో నిలిచి పోయిన ఏకైక నేత జగన్ అన్నారు. ఈ కార్యక్ర మంలో పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

## అమరావతి, అచ్చంపేట రూట్ ప్రయాణీకులకు శుభవార్త

సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్న్యూస్: అమరావతి, అచ్చంపేట రూట్ బస్సులలో ఈ నెల ఒకటో తేదీ నుండి గిఫ్ట్ స్కీం ప్రారంభించడం జరిగిందని డిపో మేనేజర్ ప్రసాద్ తెలిపారు. ఈ రూట్ లో ప్రయా ణించిన వారు మీ ప్రయా ణం ముగిసిన తర్వాత, బస్ దిగేటప్పుడు మీరు తీసుకున్న టికెట్ వెనుక వైపు మీ పేరు, మీ మొబైల్ నెంబర్ వ్రాసి డ్రైవర్ వెనుక వైపు బాక్స్ లో వేయాలని సూచించారు. ప్రతి నెల 1 వ తేదిన, 15 వ తేదీన లక్కీ డ్రా ద్వారా ఇద్దరు విజేత లను ఎంపిక చేసి ఆకర్షణీయమైన బహుమ తులు ఇవ్వటం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అవును ప్రయాణికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

## పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపెయిన్ డే



పెదకూరపాడు, మేజర్న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో శనివారం స్పెషల్ క్యాంపెయిన్ డే ను అధికారులు నిర్వహించారు. పెదకూరపాడు మండలంలోని కొన్ని పోలింగ్ కేంద్రంలోనూ పోలింగ్ బూత్ అధికారులు సూపర్వైజర్లు విజిట్ చేసి ఓటర్ల జాబితాలోని అవకతవకలను, వివిధ పార్టీల నాయకులు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. ఇందులో భాగంగా ఫామ్-6:72, ఫామ్-7:120,ఫామ్-8:13. మొత్తం 205 అప్లికేషన్లు వచ్చి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని పోలింగ్ కేంద్రాల అధికారులు సూపర్వైజర్లు, బిఎల్వో లు పాల్గొన్నారు.

## 75 త్యాళ్ళూరు హైస్కూల్ కు స్పోర్ట్స్ డ్రెస్ వితరణ



పెదకూరపాడు, మేజర్న్యూస్: పెదకూరపాడు మండల పరిధిలోని 75 త్యాళ్ళూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్థానిక విఘ్నేశ్వర ఫర్టిలైజెర్స్, పెస్టిసైడ్స్ షాపు వారు ఏభై స్పోర్ట్స్ మరియు యోగా డ్రెస్ లను శనివారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి,ఎ.ఇ శ్రీనివాస రెడ్డి,డిజిటల్ అసిస్టెంట్ రాజేష్, పిసి చైర్మన్ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు అరుణశ్రీ,యోగా ఉపాధ్యాయులు నాగబాబు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.దాతలకు పాఠశాల యాజమాన్యం ధన్యవాదాలు తెలియజేశారు.

## విద్యార్థిని వైద్య ఖర్చులకు జ్ఞానేశ్వర ఫౌండేషన్ వితరణ



చిలకలూరిపేట, మేజర్ న్యూస్ పట్టణము లోని శ్రీ శారదా హై స్కూల్ నందు ప్రమాదవశాత్తు బిల్డింగ్ పై నుండి పడిపోయిన విద్యార్థి ఉమామహేశ్వరి ని స్థానిక ఆర్క్ హాస్పిటల్ లో జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం 10 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోతవరం సర్పంచ్ భాషా, మానుకొండ శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుల కుట్రలను సాగనివ్వం

**జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



వైసీపీ అరాచకాలను, దాష్టీకాలను ప్రజలు ఇక భరించే స్థితిలో లేరని రానున్న ఎన్నికల్లో తమ ఓటుతో వైసీపీకి ఘోరీ కట్టేందుకు ప్రజలు సంసిద్ధులై ఉన్నారని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ఓటు నమోదు ప్రక్రియలో భాగంగా ప్రతీ పోలింగ్ కేంద్రంలో జరుగుతున్న ఓట్ల నమోదు ప్రక్రియను తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. కొత్త ఓట్ల నమోదుతో పాటూ వివాదాస్పదంగా మారిన ఫారం 7లపై బీయల్ఓలను అడిగి తెలుసుకున్నారు. ఓట్ల నమోదులో, చేర్పులు, మార్పుల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని బీ యల్ ఓ లను కోరారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ తమకు ఓటమి ఖాయమైందన్న విషయం వైసీపీ నేతలకు అర్థమైపోయిందన్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ నేతలు ఆఖరి అస్త్రంగా ఓట్ల తొలగింపుకు తెరతీసారని విమర్శించారు. ప్రతీ ఒక్కరూ తమ ఓటు ఉందో లేదో ఒకసారి పరిశీలించుకోవాలని కోరారు. జనసేన, టీడీపీ సానుభూతిపరులతో పాటూ వైసీపీ అక్రమాలను, దౌర్జన్యాలను ప్రశ్నిస్తున్న వారి ఓట్లను వైసీపీ నేతలు తీసేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనకు తెలియకుండానే మన ఓటు తీసేయమంటూ వైసీపీ నేతలు ఫారం 7లను అధికారులకు అందచేస్తున్నారన్నారని అగ్రహం వ్యక్తం చేసారు. గత ఎన్నికల్లో ఓటు వేశాం కదా ఇప్పుడు మా ఓటు ఉంటుందిలే అన్న భావనలో ఉండకుండా ప్రతీ ఒక్కరూ ఓటరు లిస్ట్ లో తమ ఓటు ఉందో లేదో ఎప్పటికప్పుడు సరిచూసుకోవలన్నారు. ఒకవేళ ఓటు లేకపోతే వెంటనే కొత్త ఓటుకి అప్లై చేసుకోవాలని కోరారు. అదేవిధంగా జనవరి నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు ఎంతో అమూల్యమైనదని ఒక మంచి ప్రభుత్వాన్ని స్థాపించటంలో ఓటు హక్కే కీలకమని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో సయ్యద్ షర్ఫుద్దీన్, షేక్ నాగూర్, అంజి, నైజాం బాబు, తిరుమలరావు, నందూరి స్వామి, మస్తాన్ వలి, బియ్యం శ్రీను, పోతురాజు, వడ్డె సుబ్బారావు, జిలాని, కోలా మల్లి, చింతకాయల సాయి, బాలకృష్ణ, తేజ, ముత్యాల రెడ్డి, శ్రీధర్, సుందరరావు, తదితరులు పాల్గొన్నారు.

## కొలిక్కిరాని "జల"జగడం..!!

(మొదటి పేజీ తరువాయి)

రాలేకపోయాయని అనేక ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. తెలంగాణ ఎన్నికల రోజే నీటిని విడుదల చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ఎందుకు భావించింది.. దీన్ని ప్రతిపక్షాలు ఏపీ ప్రభుత్వంపై నిప్పులు జరుగుతున్నాయి. కావాలనే ఇరు రాష్ట్రాల అధినేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

**ఈనెల 6న నాగార్జున సాగర్, శ్రీశైలం ప్రాజెక్ట్ అధికారులతో కేంద్ర జల శక్తిశాఖ వీడియో సమావేశం**

కృష్ణా జలాల పంపకం వివాద పరిష్కారం, నాగార్జున సాగర్,శ్రీశైలం ప్రాజెక్టుల నిర్వహణ,కృష్ణానది నీటి యాజమాన్య బోర్డు ద్వారా నిర్వహణ అంశాలపై ఈనెల 6వ తేదీన కేంద్ర జలశక్తి శాఖ ఎపి,తెలంగాణా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, జల వనరుల శాఖ అధికారు లతో కేంద్ర జలశక్తి శాఖ వీడియో సమావేశం నిర్వహించనున్నారు. ఈ అంశాలపై శనివారం ఢిల్లీ నుండి కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ వీడియో సమావేశం నిర్వహించారు. తెలంగాణా సిఎస్ ఈరోజు సమావేశానికి హాజరు కాలేనని 5వ తేదీకి సమావేశాన్ని మార్చాలని కోరా రన్నారు. కావున ఇరు రాష్ట్రాల అధికారులతో ఈనెల 6వ తేదీన వీడియో సమావేశం నిర్వహించి అన్ని అంశాలను కూలంకుషంగా చర్చించి ఈసమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. అప్పటి వరకూ ఇరు రాష్ట్రాలు పూర్తి సంయవనం పాటించాలని కార్యదర్శి ముఖర్జీ సూచించారు. అదే విధంగా నీటి విడుదలకు సంబంధించి ఎపి ఇచ్చిన ఇండెంటుపై ఈనెల 4వ తేదీ సోమవారం కృష్ణా నది యాజమాన్య బోర్డు సమావేశం నిర్వహించి నీటి విడుదలపై నిర్ణయం తీసుకోవాలని జలశక్తి శాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ కేఆర్ఎంబి చైర్మన్ శివనందన్‌కు సూచించారు. అప్పటి వరకూ నాగార్జున సాగర్ కుడి కాలువ నుండి నీటి విడుదలను ఆపాలని కోరారు. కృష్ణా జలాల పంపకంపై విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణా రాష్ట్రాలకు తగు న్యాయం చేసేందుకు వివాద పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ఈవీడియో సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్. జవహర్ రెడ్డి మాట్లాడుతూ నాగార్జున సాగర్ ప్రాజెక్టు వద్ద నెలకొన్న పరిస్థితులను వివరించారు. విభజన చట్టంలో పేర్కొన్న నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణా వ్యవహరించడం రాష్ట్ర తాగునీటి అవసరాలకు నీరు విడుదలకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోని కారణంగానే ప్రస్తుత పరిస్థితులు నెలకొన్నాయని వివరించారు. 6వ తేదీన జరిగే సమావేశంలో ఇందుకు సంబంధించి అన్ని అంశాలను సమావేశం దృష్టికి తీసుకు వస్తా మని సిఎస్ జవహర్ రెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో రాష్ట్ర ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ ఇఎన్సి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలను ప్రోత్సహిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

పోటీలపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ చురుకైన జీవనశైలిని అవలంభించ డానికి మరియు ఆరోగ్య పరమైన జీవనవిధానాన్ని ఆచరించడానికి జరుగుతున్న "ఆడుదాం ఆంధ్ర" టోర్నమెంట్ డిసెంబరు 15, 2023 నుండి జిల్లాలో ప్రారంభమవుతాయన్నారు. ఈ పోటీలకు క్రీడాకారుల నమోదు 2023 నవంబరు 27 నుంచి ప్రారంభించటం జరిగిందన్నారు. సచివాల యాల్లోను, వాలంటీర్ల ద్వారా, 1902 కు కాల్ చేసి, https://aadudamandhra.ap.gov.in వెబ్‌సైట్‌లోను క్రీడాకారులు డిసెంబరు 13వ తేదీ వరకు క్రీడలలో పాల్గొనటానికి నమోదు చేసుకోవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ల నమోదుపై ఇప్పటికే ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించటం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ సచివాలయం యూనిట్ గా, పట్టణ ప్రాంతాల్లో వార్డు సచివాలయం యూనిట్‌గా క్రీడలను నిర్వహించటం జరుగు తుందని, సచివాలయ స్థాయిలో గెలుపొందిన వారికి మండల స్థాయిలోను అక్కడ గెలుపొందిన వారికి నియోజకవర్గ స్థాయిలో, తదుపరి జిల్లా స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలోను పోటీలను నిర్వహించటం జరుగుతుందన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడలలో 15 సంవత్సరాలు వయస్సు దాటిన యువతీ, యువకులు పాల్గొనవచ్చని, క్రికెట్, బాడ్మింటన్, కబడ్డి, ఖో-ఖో, వాలీబాల్ క్రీడాంశా లలో పోటీలు నిర్వహించటం జరుగుతుందన్నారు. క్రీడలలో గెలుపొందిన జట్లకు నియోజకవర్గ స్థాయి



నుంచి నగదు బహుమతులు అందించటం జరుగుతుందన్నారు సచివాలయ స్థాయి పోటీలు తేది: 15.12.2023 నుంచి 01.01.2024 వరకు, మండల స్థాయి పోటీలు తేది:02.01.2024 నుంచి 15.01.2024 వరకు, నియోజక వర్గ స్థాయి వరకు, నియోజక వర్గ స్థాయి పోటీలు తేది:16.01.2024 నుండి 21.01.2024 వరకు, జిల్లా స్థాయి పోటీలు తేది: 22.01.2024 నుంచి 28.01.2024 వరకు, రాష్ట్ర స్థాయి పోటీలు తేది: 29.01.2024నుంచి 03.02.2024 వరకు జరుగుతాయన్నారు. వాలీబాల్ టీమ్ కి 12 మంది సభ్యులు, ఖో-ఖోటీమ్ కు 15 మంది సభ్యులు, కబడ్డీ టీమ్ కు 12 మంది సభ్యులు, బాడ్మింటన్ టీమ్ కి ఇద్దరు (2) సభ్యులు, క్రికెట్ టీమ్ కి 16 మంది సభ్యులు తప్పనిసరిగా ఉండాలన్నారు. క్రీడల నిర్వహణకు గ్రామ, మండల, జిల్లా స్థాయిలోను కమిటీలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. జిల్లా కమిటీకి చైర్మన్ గా జిల్లా కలెక్టర్ ఉంటారని, నోడల్ అధికారిగా జిల్లా సంయుక్త కలెక్టర్ ఉంటారని క్రీడల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించటం జరుగుతుందన్నారు. క్రీడాంశాలకు సంబంధించి క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, క్రీడా సామగ్రి ఇప్పటికే జిల్లాకు సరఫరా చేయటం జరిగిందని, వీటిని గ్రామాలకు సరఫరా చేయటం జరుగుతుందన్నారు. గుంటూరు జిల్లాలో 568 గ్రామ, వార్డు సచివాలయాలు, 18 మండలాలు, 7 నియోజకవర్గాలు మరియు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తారని, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, క్రీడలు నిర్వహించుటకు జిల్లా వ్యాప్తముగా 244 క్రీడా ప్రాంగణాలను మరియు 312 పీఈటీలు, పీడీలను ఎంపిక చేయటం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు మినహా జిల్లాలోని 15 సంవత్సరాల వయస్సు నిండిన మహిళలు, పురుషులు క్రీడలలో పాల్గొనే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించే క్రీడా పోటీలలో క్రీడాకారులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. తొలుత జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి రాజకుమారి క్రీడాంశముల నిర్వహణకు సరఫరా చేసిన క్రీడా పరికరాలను మీడియా వారికి చూపించడం జరిగింది. ఆడుదాం ఆంధ్ర మస్కట్ - కిట్టు (క్రిష్ణ జింక)తో రూపొందించిన క్రీడల ప్రచార పోస్టర్ నుప్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారి డి.వెంకటేశ్వర్లు, స్టెప్ సీఈవో ఎస్ పల్లవి, క్రీడా ప్రాధికార సంస్థ శిక్షకులు పాల్గొన్నారు.

# జగన్నాటకానికి తెరలేపిన జగన్

(మొదటి పేజీ తరువాయి)

జగన్ రెడ్డి హఠాత్తుగా రైతుల కోసమే దండయాత్ర చేశానని చెప్పడం ప్రజల్ని మోసగించడమేనని టీడీపీ సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర ధ్వజమెత్తారు. నాగార్జున సాగర్ పై వందలాది పోలీసులతో జగన్ రెడ్డి చేయించిన దండయాత్ర రాష్ట్ర ప్రయోజనాల కోసమా, లేక స్వీయ రాజకీయ స్వప్రయోజనాల కోసమా? అని ప్రశ్నించారు. మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో ధూళిపాళ్ల మీడియా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర నీటి హక్కులు కాపాడాలనే తపన, తాపత్రయం నాలుగున్నరేళ్లలో జగన్ రెడ్డిలో ఏ కోశానా కనిపించలేదని ధూళిపాళ్ల విమర్శించారు. డెల్టా రైతాంగం నీళు లేక రోడ్లెక్కి ఆందోళనలు చేసినా చివరి ఆయకట్టు భూములు ఎండి పోతున్నాయని గగ్గోలు పెట్టినప్పుడు స్పందించని జగన్ రెడ్డి తెలంగాణలో ఎన్నికలు జరిగే ముందు రోజు రాత్రికి రాత్రి తన పోలీసు సైన్యాన్ని సాగర్ డ్యామ్ పైకి పంపి వీరంగం వేయించడం ఎంతటి దిగజారుడు తనమో ప్రజలే ఆలోచించాలన్నారు.

**తన రాజకీయ వ్యూహంలో భాగమా :**

ఇప్పుడు ఎన్నికల సమయంలో జగన్ నీటి వివాదం రాజేయడం, విడి పోయినా కలిసుంటున్న తెలుగువారి మధ్య చిచ్చురేపడంలో భాగమా? అని ప్రశ్నించారు. సమసిపోయిన ప్రాంతీయ విద్వేషాలను తిరిగి రెచ్చగొట్టి లబ్ది పొందాలనుకున్న తన రాజకీయ వ్యూహంలో భాగమా? అనేది జగన్‌రెడ్డే సమాధానం చెప్పాలని ధూళిపాళ్ల నరేంద్ర నిలదీశారు. 23 మంది లోక్ సభ సభ్యుల్ని ఉంచుకొని కూడా ఏనాడూ కేంద్ర ప్రభుత్వంతో రాష్ట్రానికి రావాల్సిన నీటి వాటాపై జగన్ రెడ్డి మాట్లాడింది లేదు. నిజంగా తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలం నుంచి విద్యుత్ ఉత్పత్తి కోసం నీటిని వాడుకొని ఉంటే ఏపీ ప్రభుత్వం తరపున జగన్ రెడ్డి ఒక్క లేఖ కూడా ఎందుకు కేంద్రానికి రాయలేదు? వాస్తవంగా జగన్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ ఉత్పత్తి కోసం ఎన్నోసార్లు శ్రీశైలంలో నీటిని వాడుకుంది. ఇన్నేళ్లలో ఎన్నిసార్లు జగన్ రెడ్డి తన అభ్యంతరం తెలిపాడని ప్రశ్నించారు.

**నోటిఫికేషన్ వచ్చాక కోర్టుకు వెళ్లడమేంటి**

జగన్ రెడ్డికి తన ప్రయోజనాలు, తన కేసుల మాఫీ తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవనడానికి నాలుగున్నరేళ్లుగా కృష్ణాజలాల విషయంలో అనుసరించిన తీరే నిదర్శనం. అనేక సందర్భాల్లో ఏమీ పట్టనట్టు మౌనంగా ఉన్న జగన్ రెడ్డి కావాలనే పక్క రాష్ట్రంలో ఎన్నికలు జరిగే సమయంలో జగన్నాటకం మొదలెట్టాడు. రాష్ట్ర రైతాంగం తనను, తన ప్రభుత్వాన్ని తరిమికొట్టడానికి సిద్ధమైందని తెలిసే జగన్ రెడ్డి ప్రాజెక్టులపై అర్ధరాత్రి డ్రామాలు మొదలుపెట్టాడు. నిజంగా జగన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఇరురాష్ట్రాల నీటి కేటాయింపులపై పునఃసమీక్షకు సంబంధించిన నోటిఫికేషన్ వచ్చాక కోర్టుకు వెళ్లడమేంటి? అసలు అలాంటి చర్చ వచ్చినప్పుడే రెండో అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ముఖ్యమంత్రిగా జగన్ రెడ్డి తన అభ్యంతరం ఎందుకు తెలియచేయలేదని ప్రశ్నిస్తున్నాం. పలుమార్లు ఢిల్లీ వెళ్లినప్పుడు కూడా జగన్ రెడ్డి నీటి కేటాయింపుల్లో రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడలేదు. రాష్ట్రానికి రావాల్సిన నీటిని అడ్డుకుంటూ తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా నిర్మిస్తున్న సాగునీటి ప్రాజెక్టులపై జగన్ రెడ్డి ఏనాడూ ఎందుకు నోరుమెదపలేదని ధూళిపాళ్ల నిప్పులు చెరిగారు.

**ఒరిజినల్ దస్తావేజు పోయినది**

గుంటూరు డి ॥ , పెదకాకాని సబ్.డి ॥ పెదకాకాని గ్రామ డి. నెం: 864రులో డోర్‌నెం: 9-179రు గల ఆర్.సి.సి డాబా యిల్లు కలిగిన చ. గ 120.27 లు నివేశన స్థలము నా తండ్రి బండ్లమూడి యేసురత్నం కు పార్టీషన్ రీత్యా చెంది, ది 26-05-2011వ శ్రీ పెదకాకాని సబ్. డి వారి కార్యాలయములో ద.నెం 2503/2011 రుగా పార్టీషన్ దస్తావేజు రిజిష్టరు జరిగియున్నది. నా తండ్రి మరణించియున్నారు , చింతా బత్తిన కోటేశ్వరి కుమార్తె అయినా నాకు వారు జీవించియున్న కాలము నందు సదరు ఒరిజినల్ జాగ్రత్త చేయమని నాకు యిచ్చియున్నారు. అయితే ది 28-11-2023 వ తేదీన సదరు పైన తెలిపిన దస్తావేజు ఒరిజినల్‌ను కలర్ జిరాక్సు తీయించడానికి గాను మా స్వగ్రామ మైన హరిశ్చంద్రపురం గ్రామము నుండి తుళ్ళూరునకు ఆటోలో వచ్చుచుండగా పైన తెలిపిన ఒరిజినల్ దస్తావేజు మార్గమధ్యములో ఎక్కడో పడిపోయినది . ద. నెం 2503/2011 రు ఒరిజినల్ ఎవరికైనా దొరికినచో ఈ క్రింది పోన్ నెంబరుకు తెలియపరచగలరు .

పోన్ నెం: 80966 55053

**ది గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్., రిజిష్టర్డ్ నెం. 1-908**

**మెడికల్ కాలేజీ రోడ్డు, కన్నావారి తోట, గుంటూరు-522004.**

**టెండరు ప్రకటన**

**షార్ట్ టెండరు నోటీసు: జి.డి.సి.యం.స్ నెం: 01/23-24 తేది: 02-12-23**

నరసరావుపేట మునిసిపల్ పరిధిలో సత్తెనపల్లి రోడ్డులో గల ది గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్, గుంటూరు నకు చెందిన స్థలములో ఈ క్రింద ఉదహరింపబడిన షెడ్యులు ప్రకారము నిర్మాణములు చేపట్టుటకు అర్హత కలిగి వుండి ఆసక్తి గల కంట్రాక్టర్ ల నుండి షార్ట్ టెండర్లు కోరడమైనది.

**షెడ్యులు**

| వ. సంఖ్య | చేయ వలసిన పని వివరములు | విస్తీర్ణము | అంచనా విలువ(రూ.లలో) |
|---|---|---|---|
| 1 | ప్రహరీగోడ | 1670 బారు అడుగులు<br>509 బారు మీటర్లు | 46,00,000/- |
| 2 | మెయిన్ గేట్, ఆర్చి నిర్మాణము | 40 అడగులు వెడల్పు | 14,00,000/- |
| 3 | షాపులు-6 నిర్మాణము | 4217 చ.అడుగులు | 67,00,000/- |
| 4 | గోడౌన్ నిర్మాణము<br>20 అడుగుల ఎత్తు | 16216.31 చ.అడుగులు<br>1506.83 చ.మీటర్లు | 1,94,00,000/- |

పైన ఉదహరించిన నిర్మాణ పనుల నిమిత్తమై ప్రతి ఒక్క పనికి టెండరు షెడ్యులు విడివిడిగా పొందుటకు రూ.5000/- విలువ గలిగిన డి.డి లను జాతీయ బ్యాంకుల నుండి ది గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ గుంటూరు వారి పేర తీసి సంబంధిత షెడ్యుళ్ళను ది: 04-12-2023 ఉదయం గం.10.30 ని.ల నుండి ది: 11-12-2023 సాయంత్రం గం.5.00ల వరకు ఆఫీసు పని దినములలో పొందగలరు. సీల్డు టెండరు ది 14-12-2023 సాయంత్రం గం.3.00 ల వరకు ప్రధాన కార్యాలయము, గుంటూరు నందు స్వీకరించబడును. సదరు సీల్డు టెండర్లు ది 14-12-2023 సాయంత్రం గం.4.30 ని.లకు టెండరుదారుల సమక్షములో తెరువబడును.

వివరముల కొరకు: సెల్ నెం: 9849924429

తేది : 01-12-2023

డి.హరిగోపాలం
బిజినెస్ మేనేజరు

వై.భాగ్యలక్ష్మి
ఛైర్మన్

### మహబూబ్ సాహెబ్ కి నివాళులు అర్పించిన

## ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ దరియావలి తండ్రి షేక్ మహబూబ్ సాహెబ్ శుక్రవారం రాత్రి స్వర్గస్తులైనారు. ఈవిషయం తెలుసుకొన్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ కళామందిర్ సెంటర్ లోని వారి స్వగృహం వద్ద ఉంచిన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారికి తన ప్రగాఢ సంతాపం తెలియజేసారు. ఈ కార్యక్రమంలో భక్షు మేస్త్రి, ,వేటపాలెం సుభానీ,,జిలానీ , మహబుల్లా ,సుభానీ , మస్తాన్ తదితరులున్నారు.

## సమాజ సేవలో దైవసేవకులుభాగస్వాములవ్వాలి



రెంటచింతల, మేజర్‌న్యూస్: దైవసేవకులందరూ సమాజ సేవలో భాగస్వాములై జనులను సన్మార్గంలో నడిపించేలా కృషి చేయాలని పాస్టర్ తిమోతి (నల్గొండ) కోరారు. శనివారం స్థానిక హెర్మోన్ ప్రార్థన మందిరంలో నిర్వహించిన దైవ సేవకుల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమస్త జనులకు, దేవునికి మధ్య వారధిగా దైవసేవకులు పనిచేసి సమాజ హిత కార్యక్రమాల్లో విరివిగా పాల్గొని సమాజానికి సేవలందించాలని సూచించారు. అనంతరం పాస్టర్స్ మండల నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా సత్యాల ఆంథోనీ, ఉపాధ్యక్షులుగా తాడికొండ మరియదాసు, కార్యదర్శిగా కొమ్ము నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా దండే బాల జోజి, కోశాధికారిగా జోసెఫ్ ఎన్నికయ్యారు.

### ఏపీ మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్

## దరియావలికి పితృ వియోగం





చిలకలూరిపేట, మేజర్‌న్యూస్ ఆంధ్రప్రదేశ్ మైనార్టీ కార్పోరేషన్ డైరెక్టర్ షేక్.దరియావలికి పితృ వియోగం కలిగింది. తండ్రి షేక్ మహబూబ్ సాహెబ్ శుక్రవారం రాత్రి కన్ను మూశారు. ఆయన మృతి పట్ల ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్, యం. ఆర్. ఫౌండేషన్ చైర్మన్ శ్మల్లెల రాజేష్ నాయుడు సంతాపం ప్రకటించారు. పట్టణంలోని 18 వార్డులోని దరియావలి నివాసగృహానికి వెళ్లి మహబూబ్ బాషా భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. దరియావలిని పరామర్శించి, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు బేరింగ్ మౌలాలి, 16వ వార్డు కౌన్సిలర్ షేక్ మస్తాన్ వలి, 24వ వార్డు కౌన్సిలర్ కరిముల్లా తదితర నాయకులు మల్లెల రాజేష్ నాయుడు వెంట వెళ్లి మహబూబ్ సాహెబ్ గారి భౌతిక కాయానికి నివాళి అర్పించారు.

### వాస్తుదోష యజ్ఞంలో పాల్గొన్న రాజేష్ నాయుడు

చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని పురుషోత్తమపట్నంలో బైపాస్ రహదారి పక్కనున్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేయాలయ, నూతన కళ్యాణ మండప నిర్మాణ వాస్తు దోష యజ్ఞం.. భూకర్షణ మహోత్సవం శనివారం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, ఎమ్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శల్ మల్లెల రాజేష్ నాయుడు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేద పండితుల ఆశీర్వచనాలు అందుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి కార్యకర్తలు, రాజేష్ నాయుడు అభిమానులు పాల్గొన్నారు.

# బహుళార్థక ప్రయోజనంతో గోడౌన్ నిర్మాణం

- రూ 82 లక్షల నాబార్డు రుణం మంజూరు
- సహకార సంఘాల బలోపేతానికి కృషి
- ముప్పాళ్ళలో గోడౌన్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అంబటి





సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: నాబార్డ్ నుండి రూ. 82 లక్షల రుణంతో బహుళ ప్రయోజన కారిగా ఉపయోగపడేలా గోడౌన్ నిర్మాణం చేస్తున్నామని రాష్ట్ర జల వనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. శనివారం ముప్పాళ్ల మండల కేంద్రంలో జరిగిన గోడౌన్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ నిర్మాణం రైతుల ధాన్యం , ఎరువులను నిలువ చేసుకునేందుకు బహుముఖంగా ఉపయోగపడుతుందన్నారు. వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ రంగాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తున్నామన్నారు. రైతాంగ సేవలన్నీ ఇంటి వద్దకే అందిస్తున్న ఆర్ బి కే లు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని వివరించారు. మండల రైతాంగం ఈ గోడౌన్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం చాగంటివారిపాలెం గ్రామంలో అంకమ్మ తల్లి శిలా విగ్రహ ప్రతిష్టాత్మ మహోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో పూర్వ శాసనసభ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి ,మండల నాయకులు ఎం జె ఆర్ లింగారెడ్డి , సిరిగిరి గోపాలరావు, జెసిఎస్ మండల ఇన్చార్జి రెండెద్దుల వెంకటేశ్వర రెడ్డి , సొసైటీ ప్రెసిడెంట్ సాయి రెడ్డి, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్ ,మార్కెటింగ్ డి ఇ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ పీలా గాయత్రి , పలు గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.

# గుర్రం జాషువా రచనలు అందరికీ స్ఫూర్తి



నరసరావుపేట,మేజర్‌న్యూస్: పట్టణంలో నెలనెలా సాహిత్యమేళ కార్యక్రమంలో భాగంగా శనివారం తెలుగు భాష, సాహిత్య సమాలోచన కార్యక్రమాన్ని టౌన్ హాల్ నందు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్, గుర్రం జాషువా మనవడు బి ఆర్ సుశీల్ కుమార్ లు పాల్గొన్నారు ,ఈ సందర్భంగా కలెక్టర్ శివ శంకర్ మాట్లాడుతూ గుర్రం జాషువా రచనలు అందరికీ ఆదర్శమని, స్ఫూర్తి అని అన్నారు, తొలుత తెలుగు తల్లి, నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా చిత్రపటాలకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గుర్రం జాషువా జీవన చిత్రణ పద్యాలు, రచనలు, అద్భుత జాషువా జీవన చిత్రన్ని నింపాయి అన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ గుర్రం జాషువా రచన లు కవితలు నాటి సామాజిక స్థితిగ తులను ప్రతిబింబించేలా ఉంటా యని, ఆయన రచనలు స్ఫూర్తిని స్తాయని కొనియాడారు, ఎస్సీ కార్పొరేషన్ ఎడ్రా, ఎస్టీ కార్పొరేషన్ పాలపర్తి కోటేశ్వర రావు, స్వచ్ఛంధ్ర కార్పొ రేషన్ సుజాత, రిటైర్డ్ హెడ్మాస్టర్లు ప్రసాదు, సుబ్బారావు, బాలరాజు సభలో ప్రసంగించారు. జిల్లా కలెక్టర్ గుర్రం జాషువా జీవ న చిత్రం గురించి చక్కగా చెప్పిన విద్యార్థులను అభినం దించారు, సభలో డొక్కా మాణిక్య వర ప్రసాద్ చేసన ఉద్వేగ ప్రసంగం అందర్నీ ఆకట్టుకుంది. కలెక్టర్ శివ శంకర్ విద్యార్థులచే ప్రశ్నలు వేసి జావాబు లు చెప్పిం చారు,చిన్నారు లకు, పెద్దలకు అద్భుత మైన ఉప న్యాసా లను చెప్పి మెప్పించారు. చిన్నారు లు, విద్యార్థులు ఉత్సాహంగా కలెక్టర్ ప్రశ్నలకు జవాబు చెప్పారు.

### సఫాయి కర్మ చార్యులకు మురుగు శుద్ధి వాహనాలు పంపిణీ



నరసరావుపేట, మేజర్‌న్యూస్: పట్టణం లోని ప్రకాష్ నగర్ టౌన్ హాల్‌లో షెడ్యూల్డ్ కులములు, సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛత ఉద్యమి యోజన పథకం ద్వారా సఫాయి కర్మ చార్యులకు మురుగు శుద్ధి వాహ నాలను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఐఏఎస్ , మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ లు హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన వాహన లబ్ధిదారులకు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , పల్నాడు జిల్లా కలెక్టర్ శ్రీ లోతేటి శివశంకర్, మాజీ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వరప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ఈ వాహనం విలువ 31.67 లక్షలు కాగా, సబ్సిడీ కింద 5 సభ్యులకు కలిపి 15.06 లక్ష, %చీూఖఖీణజ% లోన్ 16.60 లక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల సంబంధించిన జిల్లా అధికారులు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

### బస్సు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి మరొకరికి గాయాలు

పిడుగురాళ్ల రూరల్, మేజర్‌న్యూస్ డిసెంబర్ 2 ు బస్సు ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరు గాయాలు పాలైన ఘటన మండలంలోని జానపాడు గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. తెలిసిన వివరాలు ప్రకారం నుండి జానపాడు గ్రామం నుండి పిడుగురాళ్ల వైపు వస్తున్న ఏపీ 07 జెడ్ 0478 నెంబర్ గల పిడుగురాళ్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు వినుకొండ నుండి పిడుగురాళ్ల కు వస్తుంది. ఈ క్రమంలో జానపాడు గ్రామం వద్దకు జానపాడు గ్రామంలోకి రాగానే గ్రామానికి చెందిన సంగుల రవికుమార్, నర్ర శ్రీను లు టీవీఎస్ వాహనంపై వస్తుండగా ఆర్టీసీ బస్సు వీరిని ఢీ కొట్టింది. ఈ కథనాల్లో సంగుల రవికుమార్ అక్కడకక్కడే మృతి చెందగా నర్రా శీనుకు గాయాలు అయ్యాయి. వెంటనే చుట్టుపక్కల వారు చుట్టుప్రక్కల ప్రజలు అక్కడకు చేరుకొని సమాచారాన్ని పోలీసులకు చేరవేశారు. గాయపడిన నర్రా శ్రీనును పిడుగురాళ్ల పట్టణంలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, వివరాలు సేకరించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే ఈ ఘటనలో ఇరువురు మైనర్లే ,మృతి చెందిన సంగుల రవికుమార్ వయసు 12 సంవత్సరములు, గాయపడిన నర్రా శ్రీను 10 సంవత్సరాలు.

### కామ్రేడ్ కాంతారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో

## ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్సీ మర్రి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: నరసరావు పేటలోని రాధా సుందర కళ్యాణ మండపం లో జరిగిన ప్రముఖ న్యాయవాది కమ్యూనిస్టు నాయకులు సి.హెచ్.ఎల్ కాంతారావు ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో నరసరావు పేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, శాసనమండలి సభ్యులు మర్రి రాజ శేఖర్ లు పాల్గొన్నారు. తొలుత కాంతారావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనం తర వారు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిం చిన కమ్యూనిస్టు యోధుడు కాంతారావు అన్నారు. ఈ కార్యక్ర మంలో పలువురు వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు వున్నారు.

### నాభిశిల ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్సీ మర్రి



చిలకలూరిపేట రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని కమ్మవారి పాలెం గ్రామంలో శనివారం జరిగిన శ్రీ సీతలాంబ అమ్మవారి నాభిశిల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ పాల్గొన్నారు. అనంతరం జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాపారావు , విజయరామరావు , రామకృష్ణ ,వెంకట్రావు ,రాంబాబు , శివాజీ , పృధ్వి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు ల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తా : కిలారి వెంకట రోశయ్య



పొన్నూరు మేజర్ న్యూస్ : జర్నలిస్ట్ జంగం శ్రీధర్ హఠాన్మరణం నన్ను దిగ్భ్రాంతికి గురిచేసిందని స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పేర్కొన్నారు. జర్నలిస్ట్ జంగం శ్రీధర్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సాక్షి భావనారాయణ స్వామి దేవస్థానం కార్యక్రమంలో ఉండటం వలన రాకూడదు కాబట్టి రాలేక పోయానని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్ట్ శ్రీధర్ సతీమణికి నగదు రూపేణా ఆర్థిక సహాయం ఆయన అందచేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే జర్నలిస్టు సోదరుల కోసం నా ఇంటి తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉంటా యని... విలేఖరులకు ఏ సమస్య వచ్చిన 24/7 నన్ను సంప్రదించవచ్చునని ,విలేఖరుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం నా వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. నాలుగున్నరేళ్ళలో శ్రీధర్ తనకు ఎంతగానో సుపరిచితుడు అయ్యాడని, పలు సందర్భాల్లో నన్ను వ్యక్తిగతంగా కూడా కలిశాడని ఎమ్మెల్యే కిలారి శ్రీధర్ తో ఉన్న జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీధర్ లేని లోటు మాత్రం ఎవ్వరూ భర్తీ చేయలేనిదని, ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తనను నిస్సంకోచంగా సంప్రదించవచ్చునని శ్రీధర్ కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కలిగించారు . కోల్పోయిన బాధ నన్ను ఎంతగానో కలచివేస్తుందని ఆయన మనసులోని మాటలను అక్కడి వారితో పంచుకున్నారు . శ్రీధర్ కుటుంబ సభ్యులను ఓదార్చే క్రమంలో శ్రీధర్ కుమారుడిని చూసిన ఎమ్మెల్యే కిలారి కళ్ళు ఒక్కసారిగా చెమ్మగిల్లాయి. ఇటువంటి పరిస్థితి పగవాడికి కూడా రాకూడదు భగవంతుడా అంటూ కాంక్షించారు.

# నేత్ర జ్యోతి ద్వారా కంటి సమస్యల పరిష్కారానికి కృషి

పొన్నూరు, మేజర్ న్యూస్ : సంక్షేమ సారధి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి స్ఫూర్తితో బజరంగ్ ఫౌండేషన్ సామాజిక సేవా పరంపరను కొనసాగిస్తున్నట్లు, ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళి శనివారం తెలిపారు. "నేత్ర జ్యోతి" పేరుతో అంధత్వ సమస్య నివారణకు గ్రామీణ ప్రాంతాలలో ఉచిత నేత్ర వైద్య శిబిరాలను, అనంతర వైద్య సేవలను అందిస్తున్నట్లు వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ తెలిపారు. 03 డిసెంబర్ 2023 (ఆదివారం)న బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొన్నూరు మండలం ములుకుదురు , మాచవరం గ్రామాలలో బజరంగ్ "నేత్ర జ్యోతి" కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ములుకుదురు గ్రామంలో మెయిన్ రోడ్ వాటర్ ప్లాంట్ వద్ద నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బజరంగ్ ఫౌండేషన్ సిఇవో అంబటి మురళీ కృష్ణ మాట్లాడుతూ. ఎక్కడైతే సమస్య ఎక్కువగా ఉందో, ఎక్కడైతే రైతులు, రైతుకూలీలు, వెనుక బడిన వర్గాల, హరిజన, గిరిజన బడుగు బలహీన వర్గాలు, ప్రజలు అధికంగా ఉన్నారో ఆయా గ్రామాలకు గుర్తించి అగ్ర ప్రాధాన్యం ఇచ్చి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. 'జగనన్న సంక్షేమ పాలన' ఆదర్శంగా తీసుకుని కుల, మత,



వర్గ, వర్ణ, రాజకీయాలకు అతీతంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. నేత్ర సమస్యల నుండి గ్రామస్తులందరికీ రక్షణ కల్పించడమే శిబిరం లక్ష్యంగా వుంటుందని తెలిపారు. కంటి సమస్య ఉన్నట్లు గుర్తించిన వారికి 7 రోజుల్లోగా కళ్ళజోళ్ళను అందించడం జరుగుతుందని, తద్వారా భవిష్యత్తులో తలెత్తే అనేక ఇబ్బందుల నుంచి రక్షించగలమని తెలిపారు. బజరంగ్ జగన్నామ సంక్షేమ సంవత్సరంలో చేపడుతున్న ప్రతి సేవా కార్యక్రమాన్ని ద్విగ్విజయంగా పూర్తి చేసి, ఈ సేవా పరంపర యొక్క సత్ఫలితాలను గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పాలనకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. గతంలో అనేక గ్రామలలో నిర్వహించిన నేత్ర జ్యోతి శిబిరానికి అనూహ్య రీతిలో స్పందన వచ్చిందని చెప్పారు.

**చిన్నారికి వెలుగునిచ్చిన ఫౌండేషన్**

బజరంగ ఫౌండేషన్ చేబ్రోలు మండలంలో వడ్లమూడి గ్రామంలో ఒక చిన్నారికి చూపు ప్రసాదించడంలో తనవంతు సహకారం అందించింది పుట్టుకతో ఎడమ కంటి చూపు సమస్యతో బాధపడుతున్న చిన్నారి సోని ప్రవచన కి బజరంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర కంటి ఆస్పత్రిలో ఆపరేషన్ చేయించి హాస్పిటల్ నుంచి వచ్చిన అనంతరం చిన్నారి మన్నం సోనీ ప్రవచనని వాళ్ళ స్వగృహవానికి వెళ్లి బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాప కులు అంబటి మురళీకృష్ణ పరామర్శించి చిన్నారి కుటుంబ సభ్యులతో ఆప్యాయతగా మాట్లాడారు. అదేవిధంగా చేబ్రోలు మండలం కొత్త రెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం రాత్రి దోనేపూడి సునీల్ కుమార్ ఇంటికి వెళ్లి ప్రమాదవశాత్తు దగ్ధమైన గృహ విషయాన్ని విషయం తెలుసుకొని వాళ్ళ గృహాన్ని సందర్శించి ఫౌండేషన్ అధినేత అంబటి మురళీ కృష్ణ కొంత సహాయం చేశారు.

# ఓటర్ జాబితా డ్రాఫ్ట్ లో మృతుల ఓట్లను తొలగించాలి : మొహమ్మద్ నసీర్



గుంటూరు మేజర్ న్యూస్ : తూర్పు నియోజకవర్గంలో సీతారాంనగర్, అంబేద్కర్ నగర్, మంగళదాస్ నగర్, రాజగోపాల్ నగర్, ఇజ్రాయల్ పేట %=ుజ% కాలనీ ప్రాంతాలలో ఎన్నికల కమిషనర్ వారు ఏర్పాటుచేసిన ఓటర్ జాబితా పరిశీలన పోలింగ్ స్టేషన్ల ను స్థానిక నాయకులుతో కలిసి పరిశీలించిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ గారు ఈ సందర్భంగా నసీర్ గారు గుంటూరు తూర్పు నియోజకవర్గం లోని ప్రతి ఒక్క ఓటరు కూడా రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారు పోలింగ్ బూత్లలో ఏర్పాటు చేసిన ఓటర్ జాబితా పరిశీలన కేంద్రాలలో మీ ఓటును పరిశీలించుకోవాలని ప్రతి ఒక్క ఓటు కూడా ముఖ్యమని రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోటానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొని మీతో పాటు మీ చుట్టుపక్కల ఉండేవారి ఓట్లను చూసుకోవాలని, అలాగే టిడిపి కార్యకర్తలు కూడా ఇవాళ రేపు ప్రతి బూతులో ఉండి స్థానిక బూతులలో ఉన్న ఓట్లు అన్నిటిని పరిశీలించాలని ముఖ్యంగా ప్రతి బూతులో కూడా 20 నుండి 30 మంది వరకు చనిపోయిన వారి ఓట్లు ఉన్నాయని వాటిపై సంఘం దృష్టి సారించాలని ఓటర్ డ్రాఫ్ట్ లో మాత్రం బూత్ కి 5 లోపు చనిపోయిన వారి ఓట్లను తీసిసేసి నట్లు ఉంటే బయట వాస్తవానికి మాత్రం 20 నుండి 30 వరకు ఉన్నాయని నియోజకవర్గంలో 6000 నుండి 7000 వరకు చనిపోయిన వారి ఓట్లను తొలగించలేదని దీనిపై కొన్ని నెలలుగా కమిషనర్ కి ఎన్నికల సంఘం అధికారులకు జిల్లా కలెక్టర్ గారికి కూడా కంప్లైంట్ చేశామని కానీ ఎటువంటి చర్యలు లేవని ఇకనైనా వాటిపై దృష్టి సారించాలని లేనిపక్షంలో కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా కంప్లైంట్ చేయవలసి వస్తుందని లీగల్ గా ఫైట్ చేస్తామని అలాగే కొత్తగా నమోదు చేసుకున్నవారు మీ ఓట్లను ఒకసారి పరిశీలించుకోవాలని ప్రాంతాలు మారిన వారు కూడా మీ ఓట్లను మీ స్థానిక బూతుల్లోకి వచ్చాయా లేదో పరిశీలించుకోవాలని ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త కూడా %టశీతీఎ – 6, టశీతీఎ –7, టశీతీఎ% –8 లను బాధ్యత యువత ద్రుష్టి సారించాలని రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతి ఒక్క ఓటర్లో చైతన్యం తెస్తామని తెలియచేసారు ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు యల్లావుల అశోక్, వెల్చూరి కిరణ్, అన్వర్, జబి ఖాన్, రమేష్, బాబు, విజయ్, రత్తయ్య,రాకేష్, విజయ్, సుబ్రహ్మనేశ్వరావు, ఖాసీం బాబు, మల్లారెడ్డి, %వా% వెంకటేశ్వర్లు, యడ్లపాటి రమాదేవి, కోటి, దాసు, లక్ష్మి నారాయణ, సాయి తేజ, మహేష్, సాంబయ్య, జోజి, హరి, బత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# నగరంపాలెం సిఐగా మల్లికార్జున

గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు నగరంపాలెం సిఐగా కే మల్లికార్జున శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సిఐగా పనిచేస్తున్న హైమారావు విఆర్ కు బదిలీ అయ్యారు. ఒంగోలు ట్రాఫిక్ విభాగంలో పనిచేస్తున్న మల్లికార్జున ను సిఐగా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. 2009 ఎస్.ఐ బ్యాచ్ కి చెందిన మల్లికార్జున ఇటీవల పదోన్నతి పొందారు. ఎస్ఐగా ఆయన ప్రకాశం జిల్లాలో అనేక స్టేషన్లలో పనిచేశారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని ఈ సందర్భంగా సిఐ విలేకరులకు తెలిపారు.



# అపరాల ఉత్పత్తి పెంచాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలోని అమరావతిరోడ్ నందు గల నూతన విత్తనశుద్ధి కర్మాగారము శేఖర్ బాబు గడ్డం వైస్ చెర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బి.జలందర్ రాం, చేతుల మీదగా మేనేజర్ మార్కెటింగ్, జి.సుబ్బయ్య జిల్లామేనేజరు, కార్యాలయ సిబ్బంది ఆర్. సత్య బాబు, శ్రీవల్లి, శ్రీనివాస్, కుమారి, స్వాతి, రైతుల సమక్షంలో డిసెంబర్ 1న ప్రారంభోత్సవం ఘనంగా జరిగినది. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పెసలు, కందులు, మినుములు, శనగలు వరి ఉత్పత్తి పెంచాలని కోరారు. అంతేకాక విత్తనోత్పత్తిని నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ఎంతో అభివృద్ధి చేయాలని కోరారు.ఇప్పటికే గుంటూరు జిల్లా ద్వారా విత్తనోత్పత్తి చేస్తున్న విత్తనాలు ఎంతో ప్రమాణాలతో ఉన్నాయని ఎన్నో జిల్లాల నుండి గుంటూరు వారి విత్తనాలు కావాలని కోరుతున్నరని కొనియాడారు. సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతు ఎంతో నిబద్ధతో పనిచేయాలని తెలియజేశారు. రైతులకు అందించవలసిన అన్ని రకముల విత్తనాలను సకాలంలో అందిస్తామని తెలిపారు.

# కాంగ్రెస్ జిల్లా పార్టీ సమీక్ష సమావేశం



పొన్నూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాలతో ప్రతినెలా మొదటి వారంలో నిర్వహించే జిల్లా పార్టీ సమీక్షా సమావేశం శనివారం జిల్లా పార్టీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ ఇన్చార్జి జక్కా శ్రీనివాస రావు మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్నాయని రాష్ట్రంలో తిరిగి పూర్వవైభవాన్ని తీసుకొని వచ్చేందుకు కట్టుబడి పని చేయాలని ఆయన కోరారు. మీ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కుంబాభిషేక మహొత్సవం



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని శంకర కంటి ఆస్పటల్ వద్ద బైపాస్ రోడ్డు వెంబడి శనీశ్వర మహా సంస్థాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం శ్రీ శ్రీ శ్రీ సద్గురు అంజనా నంద స్వామి వారి, శ్రీ శ్రీ శ్రీ సద్గురు విద్యారణ్య భారతీస్వామి వారి దివ్య ఆశీస్సులతో ప్రతిష్టించబడిన శ్రీ శనైశ్చరస్వామి వారికి దాతల సహకారంతో నిర్మాణం జరిగిన మందిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహా సంప్రోక్షణ సహిత శనీశ్వర కుంబాభిషేకం మహొత్సవం ఘనంగా జరిగింది. స్వామివారికి మహా సంప్రోక్షణ, శాంతి హొమం, రుద్రాభిషేకం, కుంబాభిషేకం, తైలాభిషేకం, వాహన ప్రతిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం రంగానాడు వ్యవస్థాపకులు మంచాల సాయి సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి కాపు రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు తాటి కృష్ణారావు నాయుడు, కమిటీ ప్రతినిధులు గ్రంథం కృష్ణ, ధనుంజయ శర్మ, వాణి, రవికుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జాయింట్ కలెక్టర్ తనకి తనిఖీ



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు పట్టణము నందలి గౌరవ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బిల్డింగ్ స్థానములో నూతన భవన నిర్మాణము విషయమై తహశీల్దారు, పొన్నూరు, టౌన్ ప్లానింగ్ ,ఆర్ అండ్ బి అధికారులతో కలసి గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా, ఐ.ఏ.ఎస్ శనివారం పరిశీలన చేపట్టారు.స్పెషల్ క్యాంపైన్ డే సందర్భముగా, పొన్నూరు పట్టణము నందలి, నిడుబ్రోలు బ్రిడ్జ్ సమీపములోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు గల పోలింగ్ స్టేషన్ నెం. 211, 212, 214,216 ను సందర్శించి, బి ఎల్ ఓ ల రిజిస్టరు నిర్వహణపై బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు .ఎలక్షన్ క్లెయిమ్స్ డిసెంబర్ 9 లోపల పూర్తి చేయాలని, స్పెషల్ క్యాంపైన్ డే రోజు ఓటరు కు కావలసిన ఫారం-6, 7 మొదలగు ఫారములు అందుబాటులో ఉంచుకోవాలని, బి ఎల్ ఓ రిజిస్టరు అప్డేట్ చేసుకొని ఉండాలని సూచించారు. తదుపరి ఒకే డోర్ నెంబరు లో గల 10 మంది కన్నా ఎక్కువ ఓటర్లు, జీరో డోర్ నెంబర్లు, డెత్ ఓటర్లు వంటి సమస్యలపై విచారణ జరిపి సత్వరచర్యలుతీసుకోనవలసినదిగాను, పోలింగ్ స్టేషన్ నందు మౌలిక వసతులు ర్యాంప్, మంచి నీరు, టాయిలెట్, లైట్స్ ఫాన్స్ మొదలగు సదుపాయములపై తగు చర్యలుతీసుకోనవలసినదిగా మునిసిపాల్ కమీషనర్, పొన్నూరు వారిని ఆదేశించియున్నారు. సదరు క్యాంపైన్ వద్ద గల బూత్ లెవెల్ ఏజంట్లను కూడా ఓటరు జాబితా విషయమై ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడుగగా, వారంతా సవ్యముగానే జరుగుచున్నవని ఎటువంటి సమస్యలు లేవని తెలిపియున్నారు..తదుపరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించు మధ్యాహ్న భోజన పథకము నందు వాడు బియ్యము లో గల పోషక పదార్ధములు పోకుండా చూడవలసినదిగాను, పిల్లలకు షెడ్యూల్ ప్రకారము సరిపడా ఆహారమును సిద్ధము చేయవలసిందిగాను, అందులో నాణ్యత ప్రమాణాలను పాటించవలసిందిగాను, పిల్లలకు షెడ్యూల్ ప్రకారము కోడి గుడ్లును అందించవలసినదిగాను, సంబంధిత ఏజెన్సీ నిర్వాహకులకు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు సూచించియున్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 9 వ తరగతి విద్యార్ధులతో పాఠ్యాంశముల గురించి ప్రశ్నలు అడిగి వారి పురోగతి గురించి స్వయముగాపరిశీలించియున్నారు. అదేవిదముగా వారికి అన్ని మౌలిక వసతులు ఉన్నాయా అని చర్చించారు. పాఠశాలకు అవసరమైన లైట్స్, పాన్స్ కొరకు నివేదిక పంపవలసినదిగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు సూచించియున్నారు. తనిఖీ నందు పొన్నూరు మండల తహశీల్దారు శ్రీకాంత్ కేధార్ నాథ్ , మునిసిపల్ కమీషనర్ నయీం అహ్మద్ , టౌన్ ప్లానింగ్ అధికారులు, రెవిన్యూ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది. పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్నీ మినిస్ట్రీస్ లో సెమీ క్రిస్టమస్ వేడుకలు




తెనాలిరూరల్,మేజర్ న్యూస్ : పేదవారికి నూతన వస్త్రాలను దానం చేసి ఆకలితో ఉన్నవారికి భోజనం పెట్టమని యేసుక్రీస్తు బోధనలు చెపుతున్నాయని పెన్నీ మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు, సినీ దర్శకుడు దిలీప్ రాజా చెప్పారు.రూరల్ మండలం పెదరావూరు గ్రామంలోని పెన్నీ మినిస్ట్రీస్ సంస్థలో శనివారం సెమీ క్రిస్టమస్ వేడుకలు జరిగాయి.క్రిస్టమస్ సందర్భంగా క్రీస్తు బోధనలను పాటించడంలోనే నిజమైన మానవత్వం వుందని దిలీప్ రాజా తెలిపారు." నిన్నువలె నీపొరుగువారిని ప్రేమించు" అని బైబిల్ సూచించిన ట్లుగా ప్రపంచ దేశాలన్నీ ఆచరిస్తే ఇజ్రాయెల్, గాజాల మధ్య యుద్ధం జరిగేది కాదని వేలాది ప్రజలు ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉండేదికాదని ఆయన అన్నారు.మరో అతిథిగా హాజరయిన నటుడు మిలటరీ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచదేశాల్లో శాంతి సమాధానాలు ఉండాలంటే ఒకరిపై మరొకరికి ప్రేమతత్వం వుండాలని సూచించారు.పాస్టర్ మట్లపూడి జోషి సెమీ క్రిస్టమస్ ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు.అనంతరం విధవరాండ్రకు నూతన వస్త్రాలు, నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో రత్న ఫార్ఛ్యున్ కళ్యాణ మంటపం ఎండి అయినంపూడి రాకేష్,బొంత కృపమ్మ,చిన రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ నీటి విషయంలో తెదేపా వి దిగజారుడు రాజకీయాలు - కత్తెర సురేష్ కుమార్



తాడికొండ మేజర్ న్యూస్ : ఆంధ్ర రాష్ట్ర రైతులు నీళ్లు లేక విలవిలలాడుతుంటే సాగు తాగునీటి అవసరాల కోసం మన వాటా కోసం నాగార్జునసాగర్ లో నీటిని విడుదల చేయిస్తే ప్రతిపక్ష పార్టీలు కొన్ని పత్రికలు వైసీపీ ప్రభుత్వం పై విషం చిమ్ము తున్నాయని తాడికొండ నియోజకవర్గ సమన్వయ కర్త డాక్టర్ కత్తెర సురేష్ కుమార్ విమర్శించారు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు ఆంధ్రప్రదేశ్లో సాగునీటికి కొన్నిచోట్ల తాగునీటికి ఇబ్బందులు పడు తుంటే ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకున్న ప్రభుత్వం నాగార్జునసాగర్లో ఏపీకి రావలసి న వాటా లో కొంత నీటిని విడుదల చేసిందని దీనికి హర్షించాల్సింది పోయి ప్రతిపక్ష పార్టీ కొన్ని పత్రికలు విమర్శలు చేయటం తగదన్నారు వీరు ప్రజల పక్షాన ఉన్నారా లేక మంచి చేసే వైసిపి ప్రభుత్వాన్ని విమర్శించటమే ధ్యేయంగా పెట్టుకున్నారా అని ప్రశ్నించారు ప్రజల అవసరాలను తీర్చలేని తెలుగుదేశం వైసీపీని విమర్శించటమే పనిగా పెట్టుకుందన్నారు వారి పాలనలో రాష్ట్రం కరువు కాటకాలతో ఇబ్బంది పడిందని గుర్తు చేశారు అయితే జగన్మోహన్ రెడ్డి ప్రజల కష్టాలు తెలుసుకుని అవి తీర్చడానికి అధికార యంత్రాంగం ద్వారా నాగార్జునసాగర్ లో మనకు చెందిన భాగం వరకు కంచే వేసి నీటిని విడుదల చేశారని దీనికి అందరూ హర్షించాల్సిన విషయం అన్నారు తెలంగాణలో ఓటుకు నోటుకేసులో పారిపోయిన బాబు ఆంధ్రకు చేరుకున్న విషయం అందరికీ తెలిసిందే అన్నారు తప్పుడు పనులు చేసి మొఖం చాటు వేసే తత్వం చంద్రబాబుకు ఉందన్నారు ఏ నాడైనా ప్రజల సమస్యల గురించి పట్టించుకున్నారా అని ప్రశ్నించారు అనేక పథకాల ద్వారా జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మేలు చేస్తుంటే చూసి ఓర్వలేక విమర్శలు చేయటం తగదని హితవు పలికారు ఎన్నికల సమీపిస్తున్న వేళ ప్రతిది రాజకీయం చేయాలని చంద్రబాబు చూస్తున్నారని ఎద్దేవా చేశారు ఇకనైనా తన పద్ధతిని బాబు మార్చుకోవాలని సలహా ఇచ్చారు.

# ఏ ఎన్ యూ న్యాయ శాస్త్ర విభాగం డీన్ పొన్నవోలు ని వెంటనే విధుల నుంచి తొలగించాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ న్యాయ శాస్త్ర డీన్ గా పొన్నవోలు సుధాకర్ రెడ్డిని నియమించడం సరికాదని వెంటనే ఆయనను డీన్ పదవి నుంచి తొలగించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య డిమాండ్ చేశారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బోధనకు ఏమాత్రం సంబంధం లేని పొన్నవోలు సుధాకర్ రెడ్డిని ఏ విధంగా ఏ ఎన్ యూ లో న్యాయ శాస్త్ర విభాగానికి డీన్ గా నియమించారని ఆయన ప్రశ్నించారు.ఏ ఎన్ యూ ఈ విద్యా సంవత్సరం నుంచి న్యాయ శాస్త్రంలో నూతన కోర్సులు ప్రారంభమయ్యాయని వాటి పాఠ్య ప్రణాళికలను రూపొందించాల్సిన బాధ్యత ఉన్న డీన్ హోదాలో బోధన అనుభవం లేని,బోధనలో పీ హెచ్ డీ లేని సుధాకర్ రెడ్డి ఏ విధంగా నూతన సిలబస్ ను రూపొందించడంలో బాధ్యతలు నిర్వహించగలరని ఏ ఎన్ యూ విసి పొన్నవోలును డీన్ గా ఎలా నియమించారని ఆయన ప్రశ్నించారు.ఏ ఎన్ యూ వైస్ ఛాన్స్ లర్ పై సహచర అధ్యాపకురాలు దాఖలు చేసిన పిటిషన్ కోర్టులో పెండింగ్ లో ఉందని ఆ కేసు నుంచి బయటపడేందుకు...నిత్యం వివాదాలను ఎదుర్కొనే విసి వైసిపి నేతల ప్రాపకం పొందేందుకు నిబంధనలకు విరుద్ధంగా సుధాకర్ రెడ్డిని డీన్ గా నియమించారని ఆయన ఆరోపించారు. గత నాలుగు సంవత్సరాలుగా విసి రాజశేఖర్ హయాంలో విశ్వవిద్యాలయం వైసిపి కార్యాలయంగా మారిందని ఆయన విమర్శించారు. ప్రభుత్వంలోని కీలక సలహాదారుని అండతో ఏఎన్యూ విసి అడ్డగోలుగా వ్యవహరిస్తూ విశ్వవిద్యాలయ ప్రతిష్టను దిగజారుస్తున్నారన్నారు. స్థానిక వైసిపి శాసనసభ్యుడే విసి ప్రోటోకాల్ పాటించడం లేదంటూ ఫిర్యాదు చేశారన్నారు.విసి హయంలో కాపులు,బీసీలు,మాదిగ ఉద్యోగులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. విశ్వవిద్యాలయంలో 15 సంవత్సరాలు పనిచేసిన బిసి ఉద్యోగులను అకారణంగా తొలగించడం, స్థానిక ఎమ్మెల్యేతో సన్నిహితంగా ఉన్నారని ఒకేరోజు కాపు ఉద్యోగులను బదిలీ చేయటం, మాదిగ ఉద్యోగులలో ముగ్గురిని ఒకేరోజు సస్పెండ్ చేయడం, మరికొందరికి నోటీసులు జారీ చేయడం విశ్వవిద్యాలయంలో ఈ వర్గాల పట్ల వేధింపులకు నిదర్శనమని డాక్టర్ నిమ్మల శేషయ్య పేర్కొన్నారు.

# ఓటర్ జాబితా డ్రాఫ్ట్ లో మృతుల ఓట్లను తొలగించాలి - మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సీతారాంనగర్, అంబేద్కర్ నగర్, మంగళదాస్ నగర్, రాజగోపాల్ నగర్, ఇజ్రాయల్ పేట ఆర్టీసీ కాలనీ ప్రాంతాలలో ఎన్నికల కమిషనర్ ఏర్పాటుచేసిన ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల ను శనివారం స్థానిక నాయకులతో కలిసి గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జి మొహమ్మద్ నసీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నసీర్ గుంటూరు తూర్పు నియోజక వర్గంలోని ప్రతి ఒక్క ఓటరు కూడా రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారు పోలింగ్ బూత్లలో ఏర్పాటు చేసిన ఓటర్ జాబితా పరిశీలన కేంద్రాలలో మీ ఓటును పరిశీలించుకోవాలని ప్రతి ఒక్క ఓటు కూడా ముఖ్యమని రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోటానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొని మీతో పాటు మీ చుట్టుపక్కల ఉండేవారి ఓట్లను చూసుకోవాలని, అలాగే టిడిపి కార్యకర్తలు కూడా నేడు ప్రతి బూత్ లో ఉండి స్థానిక బూతులలో ఉన్న ఓట్లు అన్నిటిని పరిశీలించాలని ముఖ్యంగా ప్రతి బూతులో కూడా 20 నుండి 30 మంది వరకు చనిపోయిన వారి ఓట్లు ఉన్నాయని వాటిపై సంఘం దృష్టి సారించాలని ఓటర్ డ్రాఫ్ట్ లో మాత్రం బూత్ కి 5 లోపు చనిపోయిన వారి ఓట్లను తీసేసి నట్టు ఉంటే బయట వాస్తవానికి మాత్రం 20 నుండి 30 వరకు ఉన్నాయని నియోజకవర్గంలో 6000 నుండి 7000 వరకు చనిపోయిన వారి ఓట్లను తొలగించలేదని దీనిపై కొన్ని నెలలుగా కమిషనర్ కి ఎన్నికల సంఘం అధికారులకు జిల్లా కలెక్టర్ గారికి కూడా కంప్లైంట్ చేశామని కానీ ఎటువంటి చర్యలు లేవని ఇకనైనా వాటిపై దృష్టి సారించాలని లేనిపక్షంలో కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా కంప్లైంట్ చేయవలసి వస్తుందని లీగల్ గా ఫైట్ చేస్తామని అలాగే కొత్తగా నమోదు చేసుకున్నవారు మీ ఓట్లను ఒకసారి పరిశీలించుకోవాలని ప్రాంతాలు మారిన వారు కూడా మీ ఓట్లను మీ స్థానిక బూతుల్లోకి వచ్చాయా లేదో పరిశీలించుకోవాలని ప్రతి ఒక్క టీడీపీ కార్యకర్త కూడా ఫారం - 6, ఫారం -7, సారం -8 లను బాధ్యత యువతం విగా దృష్టి సారించాలని రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రతి ఒక్క ఓటర్లో చైతన్యం తెస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు యల్లావుల అశోక్, వెల్చురి కిరణ్, అన్వర్, జబి ఖాన్, రమేష్, బాబు, విజయ్, రత్తయ్య,రాకేష్, విజయ్, సుబ్రహ్మనేశ్వేరావు, ఖాసీం బాబు, మల్లారెడ్డి, %వా% వెంకటేశ్వర్లు, యడ్లపాటి రమాదేవి, కోటి, దాసు, లక్ష్మి నారాయణ, సాయి తేజ, మహేష్, సాంబయ్య, జోజి, హరి, బత్తుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు సాయం



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ నందు పనిచేస్తూ అనారోగ్యం కారణంగా ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు జిల్లా అడ్మిన్ అడిషనల్ ఎస్పి సుప్రజ శనివారం చెక్కులు పంపిణీ చేశారు. గుంటూరు జిల్లా ఏఆర్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న మాధవస్వామి, ఫిరంగిపురం పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న ఎస్ రాజేష్ అనారోగ్యంతో మృతి చెందారు. జిల్లా అడ్మిన్ అడిషనల్ ఎస్పీ సుప్రజ కార్పస్ ఫండ్ క్రింద ఇరువురి కుటుంబ సభ్యులకు లక్ష చొప్పున మొత్తం రెండు లక్షల చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో మినిస్ట్రియల్ స్టాఫ్ బి సెక్షన్ సూపర్డెంట్ రమాదేవి అధికారులు పాల్గొన్నారు.

# ఈనెల 10న ప్రేమ విందును జయప్రదం చేయండి : సీఐ అల్తాఫ్ హుస్సేన్



పొన్నూరు మేజర్ న్యూస్ : హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో నిడుబ్రోలు శాంతోమ్ కరుణాలయం అనాధ ఆశ్రమం నందు ఈనెల 10వ తేదీన మధ్యాహ్నం 1 గంటకు ఏర్పాటు చేయుచున్న ప్రేమ విందును జయప్రదం చేయాలని పొన్నూరు అర్బన్ సీఐ షేక్ అల్తాఫ్ హుస్సేన్ కోరారు. స్థానిక మార్కెటింగ్ కమిటీ యార్డు ఆవరణలో శనివారం కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు చేస్తున్న సేవలు అమోఘం అన్నారు. హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ అనాధలకు పండ్లు పంపిణీ, అన్నదాన కార్యక్రమాల ద్వారా మానవత్వాన్ని చాటుకుంటున్నారన్నారు. హెల్పింగ్ హాండ్స్ నిర్వాహకులు డి రాజా మాట్లాడుతూ నెల 10న జరిగే ప్రేమ విందు కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా పొన్నూరు అర్బన్ సీఐ షేక్ అల్తాఫ్ హుస్సేన్, డాక్టర్ ప్రేమ్ నాద్, డా. శివకుమార్ ,డాక్టర్ కీర్తి, చల్లా వెంకట్రామిరెడ్డి, హెల్పింగ్ హాండ్స్ సభ్యులు తదితరులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు శ్రేయోభిలాషులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం వద్ద కలకలం..!



తాడేపల్లి మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం దగ్గర శనివారం ఒక్కసారిగా కలకలం చెలరేగింది. నరసరావుపేట చెందిన సాంబశివరావు అనే వ్యక్తి కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మహత్య యత్నం చేయటం సంచలనం కలిగించింది. నరసరావుపేట వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్ పోసుకునేందుకు యత్నించిన సాంబశివరావు భార్య అరుణ, పిల్లలు గాయత్రి, జ్యోతి సాయిలను పోలీసులు నివారించారు. పెట్రోల్ బాటిల్స్‌ను బలవంతంగా పోలీసులు లాక్కున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరుకు చెందిన ఒక వ్యక్తి వద్ద తాము 2021లో 6 ఎకరాలు కొనుగోలు చేశామని సాంబశివరావు విలేకరులకు తెలిపాడు. ఆ స్థలానికి చిన్న సమస్య వస్తే నర్సరావుపేట ఎంపి పరిష్కరించా రన్నారు. సమస్య ఎంపి పరిష్కరిస్తే తనకు 16 లక్షలు ఇవ్వాలని నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బెదిరిస్తున్నారనీ బాధితుడు సాంబశివరావు ఆరోపించారు. తాము కొనుగోలు చేసిన 6 ఎకరాలను కబ్జా చేశారని ఆరోపణ చేశారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి తన అనుచరులను పంపి తమ ఇంటికి కూడా తాళం వేశారనీ సాంబశివరావు వాపోయాడు. పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించడం లేదన్నారు. అందుకే చనిపోదామని సీఎం క్యాంప్ కార్యాలయం నకు వచ్చామని బాధితులు తెలిపారు. తమకు న్యాయం చేయకుంటే ఆత్మహత్య శరణ్యమన్నారు. కాగా ప్రజాప్రతినిధి దగ్గరకు వచ్చిన బాధితుల ఆస్తులను లాక్కుంటే ఇక వారికి ఎవరు గతి అని విమర్శగా ఉంది. మీడియాపై పోలీసుల దురుసు ప్రవర్తన..! కాగా ఆత్మహత్యాయత్నం బాధితుల నుండి వివరాలు సేకరిస్తున్న విలేకరులపై తాడేపల్లి పోలీసులు దురుసుగా ప్రవర్తించారని విమర్శలు ఉన్నాయి. బాధితులను ఆపలేని పోలీసులు వారి నుండి వివరాలు సేకరిస్తుంటే విలేకరులపట్ల దురుసుగా ప్రవర్తించడంపై విలేకరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఓటు హక్కు పరిరక్షణకై ప్రతి ఒక్కరు సైనికుడిగా పోరాటం చేయాలి



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన దుగ్గిరాల గ్రామమంన కు చెందిన విశ్రాంత రాష్ట్ర ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ శనివారం దుగ్గిరాల గ్రామంలోని బాలుర ,బిఎిఎం పాఠశాలలో నిర్వహిస్తున్న ఓటర్ నమోదు కేంద్రాలను పరిశీలించారు. బిఎల్ఓ లను వివరా. లు అడిగి తెలుసుకున్నారు. ముందుగా పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తదనంతరం జంపాల కాంప్లెక్స్ కుచేరుకున్న నిమ్మగడ్డ రమేష్ కుమార్ మాట్లాడుతూ జాతీయ కార్యక్రమంలో భాగంగా ఈ నెల రెండు మూడు తేదీల్లో జరుగుతున్న విస్తృతస్థాయి తనిఖీ కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు గ్రామ పౌరుడిగా, ఓటరుగా పాల్గొనడం సంతోషకరంగా ఉందన్నారు. ఎన్నికల కమిషనర్ ఇదివరకే ఓటర్ల సౌలభ్యానికి అనేక సూచనలు చేసిందన్నారు. ఒక ప్రాంతంలో వివక్షత ఎక్కువ మందిని తీసే ప్రయత్నం చేస్తే, దాన్ని ప్రతి చర్యగా త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసిందని నిమ్మగడ్డ రమేష్ కుమార్ తెలిపారు. .గ్రామంలో. బిఆర్వోలు విచారణ లేకుండా 23 ఓటర్లను తొలగించడం చాలా ఆశ్చర్యంగా ఉందన్నారు. . ఫారం 7. దుర్వినియోగం రాష్ట్రవ్యాప్తంగా చేసే కుట్ర లో భాగంగా జెన్యూన్ వాళ్ళ ఓటర్లను రాష్ట్రవ్యా ప్తంగా తొలగించేస్తున్నారని వేలాదిగా. అభియోగా లు వస్తున్నాయని అన్నారు .దుగ్గిరాలలో ఈ పరిస్థితిని స్వయంగా తెలుసుకోవడానికి రావడం జరిగిందని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా 23 ఓటర్లను తొలగించడం ఒకే రోజున, దానికి పై అధికారి విచారణ లేకుండా వెనువెంటనే. నోటీస్ ఇవ్వడం చాలా ఆశ్చర్యకరంగా ఉందన్నారు. ఒకే రోజు 23 ఓటర్లను తొలగించమని అనడం ఇది చట్ట విరుద్ధమని, ఇది మోసపూరితమని , ఒత్తిడి మేరకే జరిగిందనే. అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. దీనిపైన న్యాయపరమైన చర్యలు తీసుకోవడం తీసుకోవడం జరుగుతుందని అన్నారు .ఓటు అనేది రాజ్యాంగం ప్రతి ఒక్కరికి కల్పించిన హక్కు అని, ఈ హక్కును హరించవద్దని తెలిపారు. అటువంటి వారిపై చట్టరీత్యా కొరడాఝుళి. పించి చర్య తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో పలుచోట్ల ఇటువంటివి జరిగాయని ,అటువంటి పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఓటు హక్కు పరిరక్షణకై ప్రతి ఒక్కరు సైనికునిగా పోరాడి రాజ్యాంగపరంగా తమ ఓటు హక్కును కాపాడుకోవాలని అన్నారు. ఉద్యోగ ధర్మం ప్రకారం చేయాలని ఎటువంటి ఒత్తిళ్లకు లోను కావద్దని హితవు పలికారు. రాష్ట్రంలో తొలగింపుకు గురైన ఓటర్లు అందరికీ సరైన న్యాయం జరుగుతుందన్నారు. ఓటు హక్కు పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఒక సైనికుడై పోరాడాలని రాజ్యాంగపరంగా ఉన్న ఓటుహక్కును మీరు కాపాడుకోవడానికి సైనికుడుగా పోరాటం చేయాలన్నారు. ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండి మీ ఓట్ ,మీ కుటుంబ సభ్యులు ఓట్లు కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు .రాజ్యాంగం ఇచ్చిన హక్కును నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దోస్త్ సంఘ సభ్యులతో పాటు. తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వాయుగుండం ప్రభావంతో బెంబేలెత్తుతున్న రైతన్నలు

దుగ్గిరాల, మేజర్ న్యూస్ : ఖరీఫ్లో వరి పైరు. కోతకు సిద్ధంగా ఉన్న తరుణంలో వర్షాలు ఉండడంతో రైతన్నలు బెంబేలెత్తుతున్నారు. వచ్చే పన్నెండు గంటల్లో నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం వలన వర్షాలు కురవ ను0డడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు .మరో వారం రోజుల్లో కోతలకు సిద్ధంగా ఉన్న తరుణంలో తుఫాన్లు వాయుగుండా.లు ఏర్పడడంతో. రైతన్న ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరానికి వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సేద్యం చేసి పంట పండించి చివరకు ధాన్యం ఇంటికి రానున్న తరుణంలో ప్రకృతి కనికరించ.క , కన్నెర చేయడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు .ప్రస్తుతం వాయుగుండం వాయువ్య దిశగా కదులుతున్నదని దీని ప్రభావం వలన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో రైతన్న లు లో లోన మదన పడుతున్నారు. దుగ్గిరాల మండలంలోని 20వేల పైబడి ఎకరాల్లో వరిపై రుకోతలకు సిద్ధంగా ఉన్న తరుణంలో వాయుగుండం రానుండడంతో రైతన్నలు కంగు తింటున్నారు .నోటికి వచ్చిన పైరు వర్షం దెబ్బకు బలి అవుతుందేమోనని ఆందోళన చెందుతున్నారు .ఈ వాయుగుండం వలన విస్తారంగా వర్షాలు ఉండడంతో వరి పంట పూర్తిగా నేలమట్టం అవుతుందేమోనని ఆందోళన చెందుతున్నారు. ఏది ఏమైనా ప్రతి ఏడాది శ్రమటోడ్చి. సేద్యం చేసి పండించిన ఖరీఫ్ సీజనుకు ప్రకృతి కన్నెర్ర చేయడంతో రైతన్నలు తీవ్ర నష్టానికి గురవడం బాధాకరంగా ఉంది.

# రుషికొండకు సిఎం జగన్ పరుగో పరుగు



తుళ్లూరు మేజర్ న్యూస్ :అ అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య పిల్లి తన పిల్లలను ఏడు చోట్లకు మార్చుకున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాజధానిని 30 చోట్లకు మారుస్తానంటూ ఐదేళ్ల తర్వాత పలాయనవాదిగా రిషికొండకు పరుగు తీస్తున్నారని, రాజధాని పేరు చెప్పలేక క్యాంపు కార్యాలయం పేరుతో పారిపోతున్నారని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య ఆరోపించారు. శనివారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజా రాజధానికి భూములు ఇచ్చిన రైతులను, రాష్ట్ర ప్రజలను వంచించి, రాజధానిని నాశనం చేసి, తాను మాత్రం రూ .433 కోట్లతో నిర్మించుకున్న రాజ విలాసంలోకి వెళ్ళిపోతున్నట్లు చెప్పారు. మూడు రాజధానుల మూర?వు విధానాలతో ఐదేళ్ల సాధించింది ఏమీలేదని, మరో వంద, 150 రోజుల్లో రిషికొండలో కూర్చుని ఉత్తరాంధ్ర ప్రజలకు కూడా సాధించేది ఏమీ ఉండబోదన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ ప్రజలు మార్పు దిశగా అడుగులు వేస్తున్నారని, తెలంగాణ ఎన్నికల్లో ఓటర్లు కొత్త మార్పుకు శ్రీకారం చుట్టారని చెప్పారు. 150 కిలోమీటర్ల వాయువేగంతో మార్పు అనే వాయుగుండం వస్తున్నట్లు, అది ఆంధ్రప్రదేశ్ మీదుగా దేశాన్ని తాకే అవకాశం కూడా ఉందన్నారు. నియంతలా వ్యవహరించిన కేసీఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటికి రావడం లేదన్నారు. కేవలం తెలంగాణ ఎన్నికల్లో స్నేహితుడి గెలుపు కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాగార్జునసాగర్ డ్యాం పై నీళ్ల నాటకం ఆడారన్నారు. అమరావతి, పోలవరం, ప్రత్యేక హోదా, విభజన హామీలు, జాబ్ క్యాలెండర్, భవన నిర్మాణ కార్మికుల బతుకు తెరువు, విద్యుత్ చార్జీలు, నిత్యావసర వస్తువులు, పెట్రోల్ , డీజిల్ వడ్డన ధరలు పెంచారని, దళితులపై దాడులు, హత్యలు తప్ప రాష్ట్రంలో వైసిపి సాధించింది ఏమీ లేదన్నారు. రాష్ట్రంలో ఐదేళ్లల్లో వైకాపా పెట్టిన ఫ్యాక్టరీని కానీ, కట్టిన ప్రాజెక్టు కానీ, ఇచ్చిన ఉద్యోగం కానీ, నిర్మించిన ఊరు కానీ చూపాలని సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని ప్రశ్నించారు. చూడగలిగిన వారికే కళ్ళు ఉండాలని, వినగలిగిన వారికే చెవులు ఉండాలని, మాట్లాడగలిగిన వారికే నాలుక ఉండాలని అంటూ ఈ మూడూ వైకాపాకు లేవని చెప్పారు. యుద్ధంలో ఎప్పుడూ రెండు పక్షాలే ఉంటాయని , ఉంటే ఆవల పక్షం, లేకపోతే ఈవలి పక్షం, ఉంటే కౌరవ పక్షం, లేదా పాండవ పక్షం, ఉంటే అధికారపక్షం లేదా ప్రజాపక్షం ఉంటుందని, ఈ తేడా తెలియని వారు కర్ర సాములో కర్ర తిప్ప లేక కాళ్ళు ,చేతులు విరగొట్టుకుంటురన్నారు. విపక్ష పార్టీలు పోరాడే శక్తులను ఆహ్వానించాలని, తగిన గౌరవంతో యుద్ధంలోకి దింపాలని బాలకోటయ్య విపక్షాలకు సూచించారు. విలేకరుల సమావేశంలో రెల్లి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శిరంశెట్టి నాగేంద్ర రావు , బహుజన రాష్ట్ర నాయకులు మామిడి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక మాస సమారాధన



గుంటూర్ వైద్యం మేజర్ న్యూస్ : నవ్యాంధ్ర దాసు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆరవ కార్తీక మాస సమారాధన నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంటూరు పేరేచర్ల లోని నగరవరం పార్కు ప్రక్కన ఉన్న గుప్తా గారి తోటలో రేపు అనగా డిసెంబర్ 3 తారీఖున ఏర్పాటు చేయడం జరిగిందని కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల దాస బంధువులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ ప్రెస్ మీట్ సమావేశంలో. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చెవుల కోటి రామాంజనేయులు డాక్టర్ చెవుల ఏడుకొండల గారు. వీధి పాండురంగ నాయక స్వామి నేలటూరి రవీంద్ర బాబు గారు. మెండెం ఈశ్వరరావు. పొత్తూరి చెన్నకేశవులు. నామాల దామోదరం. చెవుల సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఉత్పత్తులను ప్రోత్సహించాలి

### కలెక్టర్ లోతేటి శివశంకర్, ఎమ్మెల్యే గోపిరెడ్డి



నరసరావుపేట (మేజర్ న్యూస్)

పల్నాడు జిల్లాలో ప్రకృతి వ్యవసాయ విస్తీర్ణాన్ని గణనీయంగా మెరుగుపరచి, తద్వారా సేంద్రియ ఉత్పత్తులని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి పేర్కొన్నారు. శనివారం నరసరావుపేట మండల అల్లురివారిపాలెంలో ప్రకృతి వ్యవసాయం విధానాలపై వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,తొలుత స్థానిక శాసన సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డితో కలసి ప్రకృతి వ్యవసాయం పద్ధతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి మొక్కలు, విత్తనాలు నాటారు, అంతరం జరిగిన అవగాహన సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ కేవలం డెబ్బై సెంట్ల స్థలములో వివిధ పద్ధతులలో ప్రకృతి వ్యవసాయం చేపట్టడం అభినందనీయమన్నారు, ద్రవ, ఘన జీవామృతం, వేపాస్త్రం ప్రత్యక్షంగా చూడడం జరిగిందన్నారు. కరువు నివారణ, సూర్య మండలం, 365 రోజుల గ్రీన్ కవరేజ్, మిల్లెట్స్ మోడల్ వంటివి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజులలో జిల్లాలో ప్రకృతి వ్యవసాయ ల్యాబ్ లా ఉండాలాన్నారు. ఇదొక మోడల్‌గా నిలవాలని ఆకాంక్షించారు. మంచి మోడల్‌గా అభివృద్ధి చేయాలన్నారు. గోవు అన్నది చాల విశిష్ట మైనదని, గోత్రం అంటే గోవు ఉన్న చోటు అని తెలిపారు, గతములో ఆస్తులు గోవుల రూపములో ఉండేవని అన్నారు,ప్రకృతి వ్యవసాయం పెంచుట ద్వారా సేంద్రియ ఉత్పత్తులకు భవిష్యత్తులో గిరాకీ పెరుగుతుందన్నారు, వ్యవసాయంలో సేద్యం చేస్తున్న పలువురు ఆదర్శ రైతులు నాగేశ్వరరావు, కోటి రెడ్డి, గురుమూర్తి, సాంబశివరావు, అమరరెడ్డి, కొండదరామయ్యలను ప్రశంసాపత్రంతో సత్కరించారు, ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో ద్రవ జీవామృతంతో సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది, పైరు ఏపుగా పెరుగుతుందని వివరించారు. అదే క్రమంలో చీడపీడలను తట్టుకుని వేరు శాతం అభివృద్ధి చెందుతుందన్నారు. రైతులు అధిక దిగుబడుల కోసం ఎరువులు, క్రిమి సంహారక మందులు విచ్చలవిడిగా వాడుతుండడంతో నేల కలుషితమవుతుందన్నారు. దీంతో దిగుబడులు భారీగా పడిపోతున్నాయని పేర్కొన్నారు. అలాకాకుండా ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో వ్యవసాయం చేయడం వలన భూమిలో సారం పెరగడంతో పాటు దిగుబడులు కూడా పెరుగుతాయని తెలిపారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ చైర్మన్, జిల్లా వ్యవసాయ అధికారులు, ఏడీలు, ఏవోలు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీ, మండల కన్వీనర్, సర్పంచులు ఎంపీటీసీలు, స్థానిక గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగ వోట్లను తొలగించాలి

### కుర్రి శివారెడ్డి



వెల్దుర్తి, మేజర్‌న్యూస్: వెల్దుర్తి మండలంలోని ఓటర్ లిస్టులో ఉన్న అవతకవతలను పరిష్కరించాలని కోరుతూ శనివారం వెల్దుర్తి మండల తాసిల్దార్‌కు తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి శనివారం వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూఎలక్షన్ కమిషన్ ఇంతకు ముందు విడుదల చేసిన ఓటర్ లిస్ట్ లో ఉన్న దొంగ ఓట్లు, డబల్ ఎంట్రీ, చనిపోయిన వారి ఓట్లను తొలగించాలని ఫిర్యాదు ఇచ్చినా అవి ఎటువంటి కార్యరూపం దాల్చలేదన్నారు. ఉన్నతధికారులు కానీ, బీఎల్వోలు పట్టించు కున్న దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీటిపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో, ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవత్ వజ్రం నాయక్, వెల్దుర్తి మండల టిడిపి అధ్యక్షులు పులుసు శివారెడ్డి, జిల్లా తెలుగు యువత కార్యదర్శి పిన్నమనేని కృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైఎంసీఏ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్: పట్టణంలోని సాధినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌లో యంగ్ మన్ క్రిస్టియన్ అసోసియేషన్ (వై ఎం సి.ఏ )ఆధ్వర్యంలో పలు రకాల క్రీడ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా శనివారం బహుమతి ప్రదానం జరిగింది. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని పాల్గొని విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. రఫాని మాట్లాడుతూ క్రీడాపోటీలు పిల్లల్లో ఐకమత్యం కెలిగిస్తాయన్నారు. దేహదారుఢ్యం, మామశిక ప్రశాంతత ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కొండవీటి ఆంజనేయులు, తాళ్ల అంజిరెడ్డి, పాటశాల డైరెక్టర్ సిహెచ్ ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపాల్ మహబూబ్ బాషా, వైఎంసీఏ గౌరవ అధ్యక్షులు చుక్కా విన్సెంట్ పాల్, అధ్యక్షులు రామ్ మోహన్, కార్యదర్శి పులిపాటి కెనడి తదితరులున్నారు.

## జగన్ సాహసి...చంద్రబాబు ద్రోహి

### పాత్రికేయుల సమావేశంలో మంత్రి అంబటి

సత్తెనపల్లి రూరల్, మేజర్‌న్యూస్: మన భూభాగంలో మన వాట ప్రకారం మన నీటి వినియోగం కోసం చేసిన పోలీసు యాక్షన్ దండయాత్ర ఎలా అవుతుందని,, ఓట్ల రాజకీయమని ఎలా అంటారని ప్రతిపక్షాలను రాష్ట్ర జల వనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు కడిగిపారేశారు.శనివారం నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి అంబటి మాట్లాడుతూ పచ్చ పత్రికలు ఇష్టానుసారంగా రాస్తున్నాయని, పవన్ చంద్రబాబులు ఇప్పటివరకు నోరు మెదపలేదని రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజల జీవనం కోసం ఆలోచించమని అడుగుతు న్నానన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి కృష్ణాజలాల నీటి వినియోగంలో నష్టపోతున్నామన్నారు. పవన్ చంద్రబాబులది అనైతిక కలయిక అన్నారు. సమ సమాజస్థాపన కోసం పదేళ్లు ఏంచేసావని మంత్రి ప్రశ్నించారు. దుష్ట చతుష్టయంతో బిజెపి అధ్యక్షురాలు పురంధరేశ్వరి కలిసిపోయారని విమర్శించారు.సమావేశంలో గుంటూరు మిర్చియార్డ్ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, పట్టణ వైయస్సార్ సిపి అధ్యక్షులు సహారా మౌలాలి, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయ భాస్కరరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు నాయక్, పల్నాడు జిల్లా వైద్య విభాగం కన్వీనర్ డాక్టర్ గజ్జల నాగభూషణ రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, పలువురు నాయకులు తదితరులున్నారు.

## పట్ట పగలే భారీ చోరీ



మాచవరం మేజర్ న్యూస్: మాచవరంమండల కేంద్రంలోని ప్రధాన రహదారి రచ్చబండ పక్కన నివసిస్తున్న గుదే వెంకటేశ్వర్లు నివాసంలో బీరువా పగుల గొట్టి సుమారు 19 సవర్ల బంగారం దోచుకెళ్లారు. సమాచారం అందుకున్న సీఐ సురేంద్రబాబు, ఎస్ఐ సమీర్ బాషా సంఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బంగారం విలువ పది లక్షలు ఉంటుందని బాధితుడు వెంకటేశ్వర్లు తెలిపారు.

## క్యాంపస్ సెలక్షన్లలో న్యూటన్ విద్యార్థులు ఎంపిక



మాచర్ల, మేజర్‌న్యూస్: న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలో 29 మంది విద్యార్థులు సెలెక్ట్ అయినట్లు కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో క్వాలిఫైడ్ అధ్యాపకులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ప్రత్యేకత అని తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రముఖ కంపెనీలు నిర్వహించే క్యాంపస్ సెలక్షన్లలో వందలాదిమంది విద్యార్థులు ఉపాధి పొందటం శుభపరిణామమన్నారు. ఈ క్రమంలోనే స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ వారు నిర్వహించిన ఇంటర్వ్యూలలో తమ కళాశాల విద్యార్థులు 29 మంది ఎంపిక అవటం సంతోషకరమన్నారు. అనంతరం ఎంపికైన విద్యార్థులను ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జగదీశ్వర్ రెడ్డి, డీన్ సందీప్ రెడ్డి, టిపిఒ రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'మిచాన్ తుఫాన్' తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### విద్యుత్ ఏఇ శ్రీనివాసరావు

నరసరావుపేట (మేజర్ న్యూస్) :నరసరావుపేట డివిజన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులందరూ మిచాన్ తుఫాన్ దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్.శ్రీనివాసరావు శనివారం తెలిపారు, విద్యుత్‌కి సంబంధించిన ఎలాంటి సమస్యలు ఎదురైన వెంటనే సంబంధిత విద్యుత్ అధికారులకు తెలియజేయాలని కోరారు, విద్యుత్ తీగలపై చెట్లు పడటం, విద్యుత్ తీగలు తెగిపోవడం, స్తంభాలు పడిపోవడం, ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫీజులు పోవడం లాంటి సమస్యలను వెంటనే విద్యుత్ అధికారులకు దృష్టికి తీసుకురావాలని తెలిపారు, డివిజన్ ఆఫీసు నందు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని ఎమర్జెన్సీ కాల్ (టోల్ ఫ్రీ) 1912కి చేసి సమస్యలను తెలుపవలసిందిగా కోరారు.

# పల్నాడు బాలోత్సవాలను జయప్రదం చేయండి

### కమిటీ అధ్యక్షులు 'ఆక్స్ ఫర్డ్' రాజారెడ్డి పిలుపు



నరసరావుపేట (మేజర్ న్యూస్)

డిసెంబర్ 9, 10 తేదీలలో నర్సరావుపేటలో జరుగుతున్న జిల్లా స్థాయి బాలోత్సవం పిల్లల పండుగను జయప్రదం చేయాలని శనివారం పల్నాడు బాలోత్సవం కమిటీ అధ్యక్షులు 'ఆక్స్ ఫర్డ్' రాజారెడ్డి కోరారు,పట్టణం లోని ఆక్స్ ఫర్డ్ స్కూల్ లో బాలోత్సవ నిర్వహణ కమిటీ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సాంస్కృతిక బాలోత్సవాలకు అనూహ్యస్పందన వచ్చిందని చాలా ఉత్సాహంగా ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన బాలబాలికలు పెద్ద సంఖ్యలో తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు,పల్నాడు బాలోత్సవం కమిటీ ఈ ఉత్సవాలని జయప్రదంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నదన్నారు. పట్టణంలోని పి ఎన్ సి అండ్ కేఆర్ కళాశాల ఆవరణలో జరిగే ఈ బాలోత్సవాలు డిసెంబర్ 9వ తేదీ ఉదయం 9 గంటలకే ప్రారంభమవుతాయని పదో తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయన్నారు. ఒకే సమయంలో ఐదు వేదికలపై సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని, మరో నాలుగు వేదికలపై అకాడమిక్ ఈవెంట్లు జరుగుతాయని ఆయన వివరించారు. సుమారు 64 ఈవెంట్లలో జూనియర్స్ కి, సబ్ జూనియర్స్ కి, సీనియర్ విద్యార్థులకు ఈ పోటీలు జరుగుతాయని తెలిపారు. పోటీలు ముగిసిన వెంటనే ఎప్పటికప్పుడు విజేతలైన బాలబాలికలకు మెమొంటోలు, మెడల్స్, సర్టిఫికెట్లు అందజేయడం జరుగుతుందన్నారు. బాలబాలికల్లో ఉన్న సృజనాత్మక శక్తుల్ని వెలికి తీయటానికి ఈ పోటీలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. నర్సరావుపేట పట్టణంలోని ప్రముఖులు, ప్రజానీకం అంతా కూడా ఈ ఉత్సవాలకు హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బాలోత్సవం కమిటీ ప్రధాన కార్యదర్శి కట్టా కోటేశ్వరరావు, కమిటీ సభ్యులు ప్రసాద్, షేక్ మహమ్మద్ గౌస్, కోయ రామారావు, షేక్ మస్తాన్ వలి, అనుముల లక్ష్మీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు పని ఒత్తిడి తగ్గించాలి : చాంద్ బాష




గుంటూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యాలయం లో శనివారం. జిల్లా కార్యవర్గ సమావేశం. జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు చాంద్ భాషా మాట్లాడుతూ ఉద్యోగులకు విపరీతమైన పని ఒత్తిడి ఉండటం వల్ల వాళ్లకు దీర్ఘకాలిక వ్యాధులై బీపీ, షుగర్ వస్తున్నాయన్నారు. అలాగే వీటితో పాటు గుండెపోటు వచ్చే ప్రమాదం కూడా ఉందని చెప్పారు కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకొని ఉద్యోగులకు పని ఒత్తిడి తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. శారీరిక శ్రమ కంటే మానసిక ఒత్తిడి చాలా ప్రమాదమైనదని పేర్కొన్నారు ఉద్యోగులు పని ఒత్తిడి తగ్గించటం వలన వాళ్ళ జీవన ప్రమాణం పెరుగుతుందని ఆశాభవం వ్యక్తం చేశారు ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కూడా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని జిల్లా అధ్యక్షులు చాంద్ భాషా అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చాంద్ భాషా తో పాటు జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి నగర్ శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు నగర్ శాఖ కార్యదర్శి శివారెడ్డి మరియుతెనాలి తాలూకా యూనిట్ , తాడికొండ తాలూకా యూనిట్, దుగ్గిరాల తాలూకా యూనిట్ ప్రత్తిపాడు తాలూకా యూనిట్, పొన్నూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు కార్యదర్శులు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు మహిళా విభాగం జిల్లా కార్యదర్శి సుమిత్రా దేవి తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల ఓట్లు తక్కువ చేసి చూస్తున్నారు

తాడేపల్లి మేజర్ న్యూస్ : మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని తాడేపల్లి పట్టణ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో శనివారం గిరిజన కార్యాచరణ సమావేశం టీడీపీ నియోజకవర్గ టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఇట్టా భాస్కర్ రావు అధ్వర్యం లో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వర ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యా. గిరిజన జీవితాలత జగన్మోహన్ రెడ్డి ఆటలాడుకున్నారని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజనుల ఓట్లను తొలగించే కుట్రకి సీఎం జగన్మోహన్ రెడ్డి తెర తీశారని అన్నారు. వైసిపి ప్రభుత్వం జగన్మో హన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాం గాన్ని రాజ్యాంగ హక్కులని కాలరాసిందని ప్రజాస్వా మ్యాన్ని అపహాస్యం చేస్తూ వచ్చారని ఇదే క్రమంలో గిరిజనుల అభివృద్ధిని సంక్షేమాన్ని గాలికి వదిలేసారని విమర్శించారు. గిరిజనుల ఓట్లను తొలగించి రాజ్యాంగం ద్వారా సిద్ధించిన ఓటు హక్కును ఈ వైసిపి ప్రభుత్వం నుంచి కాపాడు



కోవాలని గిరిజనులందరూ అప్రమత్తతో ఉండాలని అన్నారు.రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి అఖండ విజయం చేకూర్చేలా రాష్ట్ర గిరిజనలం దరూ ఏకతాటిపై నిలబడి చంద్రబాబును ముఖ్య మంత్రిగా చూడాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర గిరిజన నాయకులు సభావత్ సోమల నాయక్ ,ఇట్టా పెంచలయ్య,తోకల నాగభూషణం మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వ గిరిజన ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించారు. ఈ కార్యక్రమంలో టిడిపి తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకటరావు, గుంటూ రు జిల్లా ఎస్టీ సెల్ నాయకులు శ్రీనివాస్ నాయక్, ముడావత్ జీవులనాయక్, దరా వత్. శ్రీను నాయక్, ముడావత్ శ్రీను నాయక్, తోకల నాగభూషణం,సాల మల్లే శ్వర రావు, బండి రాజేష్, గరికపాటి రాజేశ్వరి, చినుకుని విజయ,మధు కుమార్, ఎం.గోపాల్, యూ.శ్రీనివాసులు, అమావా స్య రెడ్డయ్య,.పేరం శ్రీనివాస్ ,పేరం ఏడుకొండలు, గరిక శ్రీనివాస్, బానావత్ శిరీష, రావుల కొండలు, బి.శ్రీను నాయక్బి ఎం. నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ : వేణుగోపాల్ రెడ్డి



పెదకాకానిజి మేజర్ న్యూస్ : ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంత ముఖ్య మో లోపాలు లేని ఓటర్ల జాబితాను రూపొందిం చుకోవడం అంతే ముఖ్యమనీ,రాష్ట్ర ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శని, ఆదివారాలలో ఓటర్ల జాబితాలో తమ పేర్లను సరిచూసుకునేం దుకు స్పెషల్ క్యాంపు దేను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని నంబూరు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ స్టేషన్లను పరిశీలించి 2, 3 తేదీలలో కొత్త పేర్లు పరిశీలించి డ్రాఫ్ట్ ఓటర్ల లిస్టులో ఉన్న మార్పులు సబ్మిట్ చేసే నిమిత్తం ప్రతి పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపెం ఎన్ డే నిర్వ హించి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లు తమ పేర్లను సరిచూసుకొని ఓటు హక్కు పొందేందుకు ఇది మంచి అవకాశాన్ని కల్పించిందని అన్నారు. ఎన్ని క్లెయిమ్స్ వచ్చాయి, మార్పులకు వారిచ్చిన దరఖాస్తు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వి ఎల్ వో లు నిర్వహించాల్సిన రిజిస్టర్, వారి వద్ద ఉన్న ఎంటి పారం నెంబర్ 6,7,8 పరిశీలించి బిఎల్ఓలకు సూచనలు అందించారు. కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నందుకు అందించిన పారాల్లో తప్పనిసరిగా సంతకాలు ఉండేటట్లు చూడాలన్నా రు. బి ఎల్ ఓ లు సాయంత్రం గం.5 వరకు ప్రజ లకి అందుబాటులో ఉండి వారిచ్చిన వివరాలను తప్పక నమోదు చేయాలని తెలిపారు. విద్యార్థుల భోజనాలను పరిశీలించి పాఠశాలలో విద్యార్థులు ఎంతమంది భోజనం చేస్తున్నారని ప్రధానోపాధ్యా యుల్ని ప్రశ్నించారు.220 మందికి గాను207 మంది మధ్యాహ్నం భోజనం చేస్తున్నారని తెలి పారు. మిగతా విద్యార్థులు కూడా తినే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం లో ఈ ఆర్ వో హరిహరనాథ్, తహసిల్దార్ పి. రత్నం, ఎంఈఓ బలిరాం, ఆర్ఐ రాజేశ్వరి, వీఆర్వో లు, పంచాయతీ కార్యదర్శి మహబూబ్ సుభాని, బి ఎల్ ఓ లు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# వివిఐటిలో ఓటు హక్కు పై అవగాహన సదస్సు

పెదకాకాని మేజర్ న్యూస్ : మండల పరిధిలోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నందు నేషనల్ సర్వీసెస్ స్కీమ్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి పెదకాకా ని మండల తాసిల్దార్ రత్నం హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు కీలకపాత్ర పోషిస్తుందని 18 సంవత్సరాలు నిండిన ప్రతి విద్యార్థి ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ఓటు



విలువను ప్రతి ఒక్కరికి తెలియజేసి ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదయ్యే విధంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బాధ్యతలు తీసుకోవా లని సూచించారు అనంతరం విద్యార్థుల చేత ఓటు హక్కును సక్రమమైన మార్గంలో వినియోగి స్తామని ప్రతిజ్ఞ చేయించారు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు




# నారాయణలో కాలుష్య నివారణపై ర్యాలీ



గుంటూరు, మేజర్ న్యూస్: జాతీయ కాలుష్య నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్వీఎన్ కాలనీలోని నారాయణ స్కూలులో శనివారం ర్యాలీ చేపట్టా రు. ఈ ర్యాలీని జోనల్ కోఆర్డినేటర్ అనుపమ, ఈకిడ్జ్ జోనల్ కోఆర్డినేటర్ షమిలు ముఖ్య అతిథులుగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కోటు లవీనకుమారి మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని నివారించడం మనందరి బాధ్యత అని తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ స్కూలు విద్యార్థులు ఎస్వీఎన్ కాలనీ మీదుగా నగర వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏవో కొల్లా ప్రతాప్, పిఈటి కిషోర్, పుష్పలత, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# లాలుపురం జనసేన నాయకులు ఆదర్శనీయం

**- ముక్కాల శ్రీనివాస్**



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: లాలుపురం జనసేన పార్టీ నాయకులను రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని జనసేన పార్టీ నాయకులు ముక్కాలా శ్రీనివాస్ కోరారు. గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామ జనసేన పార్టీ కార్యాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. జాతీయ రహదారి ప్రక్కన సువిశాల స్థలంలో ఏర్పాటుచేసిన కార్యాలయాన్ని, పార్టీ జెండాను చూసి ఆయన హర్షం వ్యక్తం చేశారు. లాలుపురం జనసైనికులను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో, మండలంలో ఇలాగే పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. 2024లో జనసేన - టిడిపి విజయం ఖాయమని, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. లాలుపురంలో 90 శాతం జనసేన పార్టీ కి అభిమానులు ఉండటం ఆశ్చర్యకరమన్నారు. త్వరలో మన పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావటం ఖాయమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ విజయానికి ఐక్యంగా కృషి చేయాలని ఈ సందర్భంగా శ్రీనివాస్ కోరారు. అనంతరం శ్రీను మాస్టర్ ఆధ్వర్యంలో జనసైనికులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. తొలుత ముక్కాల శ్రీనివాస్ గ్రామ కూడల్లోని వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

# మచిలీపట్నం వద్ద తుఫాన్ తీరం దాటి అవకాశం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : జిల్లా భారత వాతావరణ శాఖ జారీ చేసిన తుఫాను హెచ్చరికల నేపథ్యంలో తీసుకోవలసిన జాగ్రత్త చర్యలపై జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి తో కలసి జిల్లా , డివిజన్, మండల స్థాయి అధికారులతో శనివారం సాయంత్రం కలక్టరేట్ నుండి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను హెచ్చరికల కేంద్రం, భారత వాతావరణ శాఖ, స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ వారి సూచనల మేరకు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వలన ఈ నెల 3వ తేది నుండి జిల్లాలో వర్షాలు పడే అవకాశం వుందన్నారు. ఈ నెల 5 వ తేది నెల్లూరు - మచిలీపట్నం వద్ద తుఫాను తీరం దాటే అవకాశం వుందని తెలిపి యున్నారు. తీరప్రాంత జిల్లాలతో పాటు గుంటూరు జిల్లాలో కూడా భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం వుందని తెలిపియున్నందున అధికా రులందరూ అప్రమత్తంగా వుండాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయ అధికారులు పంట నష్ట నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా వరి పంట కోత చేసి పంటపొలాల్లో వదిలేస్తే ధాన్యం దెబ్బతినవచ్చున్నారు. పై తేదీలలో పంటల కోత చేయకుండా రైతులకు వ్యవసాయ శాఖాధికారులు క్షేత్ర స్థాయిలో సూచనలు అందించాలన్నారు.

## 18ఏళ్ళు నిండిన వారు ఓటు హక్కు పొందండి :కమీషనర్



మాచర్ల టౌన్, మేజర్న్యూస్ :పట్టణ పరిధిలో 18 సంవత్సరాలు నిండిన వారు, జనవరి నెలకి 18 సంవత్సరాలు నిండే వారు ఓటు హక్కు పొందాలని మున్సిపల్ కమీషనర్ ఇవి రమణబాబు సూచించారు. శనివారం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆయా బూత్ లలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక శిబిరాలను కమీషనర్ రమణబాబు పరిశీలన చేశారు. ఈ సందర్భంగా రమణబాబు మాట్లాడుతూ ఓటు హక్కు కొరకు ఫారమ్ 6ని పూరించి బిఎల్ఎలకు అందజేయాలని సూచించారు. బిఎల్ఎలు అశ్రద్ధ వహించకుండా ప్రజల నుండి వచ్చిన ఆర్జీలను సత్వరం పరిష్కారం చేయాలని సూచించారు. ఓటు హక్కు దాని ప్రయోజనాలను ప్రజలకు వివ రించాలని బిఎల్ఎలకు సూచించారు. కమీషనర్ వెంట సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తుల అన్నదానానికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ విరాళం



చిలకలూరిపేట, మేజర్న్యూస్: పట్టణములోని 11వ వార్డు మానుకొండవారి పాలెం గ్రామం లోని పోలేరమ్మ దేవస్థానం నందు అయ్యప్ప దీక్ష చేసే స్వాముల కొరకు నిర్వహించే అన్నసమారాధన కార్యక్రమానికి జ్ఞానేశ్వర ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా శనివారం 20 వేలు రూపాయల విరాళము అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షులు మానుకొండ వెంకటరెడ్డి బైకా వెంకటరెడ్డి ,కల్లి శ్రీనివాసరెడ్డి , మానుకొండ అక్కిరెడ్డి , మానుకొండ శ్రీనివాస్ రెడ్డి గల్,15 వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం




మాచర్ల టౌన్, మేజర్ న్యూస్: పట్టణంలోని స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్ నందు ఘణంగా ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు మాట్లాడుతూ కంప్యూటర్ మరియు ఎలక్ట్రానిక్ పరికరాలు గురించి అవగాహన పెంచడం ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవం యెక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ శ్రీధర్ గుప్తా,డైరెక్టర్లు డాక్టర్ సదాశివరాజు, హరీష్ చంద్ర పాల్గొని పాఠశాల కంప్యూటర్ టీచర్లు ధరణ్య, రోషినిలను ఘనంగా సన్మానించారు.

## పెదఅగ్రహారంలో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం

పిడుగురాళ్ల రూరల్, మేజర్ న్యూస్ డిసెంబర్ 2 ు మండలంలోని గ్రామంలో పెదఅగ్రహారం గ్రామంలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం జరిగింది. కరాలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు కే ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరంలో 160 మంది రోగులకు వైద్య సేవలు అందించినట్లు తెలిపారు. అలాగే గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై విచారించారు. విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలని, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అలాగే పలు ఆరోగ్య సూత్రాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మనోజ్ కుమార్, ఏ సతీష్ కుమార్, జి.శకుంతల ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ మృతికి పలువురి సంతాపం

చిలకలూరిపేట, మేజర్న్యూస్: స్టేట్ మైనార్టీ సెల్ డైరెక్టర్ షేక్.దర్యావలి తండ్రి షేక్ మహమాబు ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ పలువురు నాయకులు నివాళులర్పించారు. వారిలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, 29వ వార్డు కౌన్సిలర్ యూసఫ్ ఆలీ, 24 వ వర్డ్ కౌన్సిలర్ షేక్ కరీముల్లా,వేటపాలెం సుభాని, జిలాని, మోష, సైదావలి, మరియు వైసీపీ పార్టీ నాయకులు వున్నారు.

# తెలంగాణ కౌంటింగ్‌పై ఏపీలో బెట్టింగ్..!!

### కాంగ్రెస్ గెలిస్తే ఆంధ్రలో మేమే అంటున్న టిడిపి నేతలు - టిఆర్ఎస్ పిలిచే అవకాశం ఉందంటున్న వైసిపి నేతలు

### ఎవరికి వారు తమకు అనుకూలంగా మలుచుకుంటున్న వైనం-ఎన్నికల కౌంటింగ్ కోసం ఎదురుచూస్తున్న ఆంధ్రులు








నేటి దినపత్రిక సూర్య పల్నాడు బ్యూరో సర్వత్రా ఉత్కంఠ .. ఆంధ్రప్రదేశ్లో ఎక్కడ చూసినా ఇదే ఫీవర్. ఎక్కడ ఏ ఇద్దరు సమావేశమైన తెలంగాణ ఎన్నికల కౌంటింగ్ పైనే చర్చ జరుగుతోంది. ఇక పార్టీల విషయానికొస్తే కాంగ్రెస్ గెలుస్తుందని కాంగ్రెస్ టిడిపి జనశక్తి నేతలు భావిస్తుండగా, ఎలా ఉన్నా వచ్చే అవకాశం ఉందని వైసిపి నేతలు చెప్తున్నారు. ఏమైనా తెలంగాణ ఎన్నికలపై ఎవరికి వారు తనకు అనుకూలంగా మార్చుకుని మాట్లాడుకుంటున్నారు. అయితే 30వ తేదీన ఎన్నిక పూర్తి ఎన్నిక పూర్తయిన దగ్గర నుంచి ఆంధ్రలో కూడా సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. టిఆర్ఎస్ గెలవకుండా తమ చాణిక్య వ్యూహాన్ని అమలు చేసి టిడిపి పోటీ చేయకుండా ఉన్న టిడిపి అధినేత చంద్రబాబు పరోక్షంగా కాంగ్రెస్ కి సహకరించారన్న భావన వ్యక్తం అవుతుంది. తన ప్రియ శిష్యుడు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావటం కోసం చంద్రబాబు వ్యూహాన్ని అమలు చేశారనేది ప్రతి ఒక్కరు అనుకునే మాట. తెలంగాణలో కాంగ్రెస్ గెలిస్తే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని అప్పుడు ఆంధ్రలో తమ వ్యూహాలకు పదును పెట్టవచ్చని చంద్రబాబు భవిష్యత్ దిశా నిర్దేశాన్ని చూసుకున్నారు. 2019 ఎన్నికల్లో టిఆర్ఎస్ కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న చంద్రబాబు 2023 తెలంగాణ ఎన్నికల్లో టిఆర్ఎస్ ను అధికారంలోకి రానీయకుండా చేయడంలోనే దృష్టి సారించినట్లుగా భావిస్తున్నారు. ఇదిలా ఉండగా తెలంగాణలో టిఆర్ఎస్ రావాలని టిఆర్ఎస్ రావాలని వైసిపి నేతలు బహిరంగంగా చెప్పకపోయినా వారి మనోఫలకంలో మాత్రం అదే ఉంది. ఎన్నికలు అయిన తర్వాత ఎగ్జిట్ పోల్ కాంగ్రెస్ గెలుస్తుందని తెలిపిన నేపథ్యంలో ఇక్కడ టిడిపి టిడిపి శ్రేణుల్లో ఆనందం తొలిపిసలాడింది. రెండు రోజులుగా నడిచిపెట్టుకున్న తెలుగు తమ్ముళ్లు నేడు జరిగే కౌంటింగ్ లో పరిస్థితి ఏ విధంగా ఉంటుందోనన్న ఆందోళన కూడా ఉంది. అయితే ఎగ్జిట్ పోల్స్ ఏ విధంగా చెప్పినా చివరకు టిఆర్ఎస్కే గెలిచే అవకాశాలు ఉన్నాయని మాత్రం వైసిపి నేతలు కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. కొందరు బెట్టింగులకు కూడా దిగుతున్నారు. లక్షల రూపాయలు పంద్యాలు కాసుకుంటున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ గెలుస్తుందని పందెం కాసేవాళ్ళు అధికంగా ఉండటం విశేషం. కాంగ్రెస్ గెలుస్తుందని లక్షకు మూడు లక్షలు ఇచ్చే వాళ్ళు కూడా ఉన్నారు. ఏ రాష్ట్రంలో అయినా ఎన్నికలు జరిగితే ఆ రాష్ట్రాల్లో ఆయా పార్టీలకు సంబంధించిన నేతలు బెట్టింగులు కాయడం సహజం. కానీ ఎన్నికలపై ఆంధ్రప్రదేశ్లో బెట్టింగులు కాయడం అధికమైంది. రెండు రాష్ట్రాల మధ్య వివాదాలు ఎలా ఉన్నా ఆ పార్టీ గెలిస్తే నేనింతే ఇస్తాను ఈ పార్టీ గెలిస్తే మీరంతా ఇవ్వండి అనే పందాలు అధికమయ్యాయి. శాతం టిడిపి వైసిపి నేతల మధ్యనే బెట్టింగులు ఎక్కువగా కాసుకుంటున్నట్టు వార్తలు వస్తున్నాయి. తెలంగాణకి బోర్డర్లో ఉన్న పల్నాడు జిల్లాలో బెట్టింగులు అధికంగా ఉన్నాయి. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ ఎక్కువ సీట్లు సాధిస్తుందని, బెట్టింగ్ కార్డ్స్ కోసం బెట్టింగ్ బెట్టింగులు చేసుకోవడం చూస్తుంటే రాజకీయం ఎటువైపు మలుతుందో అని అర్థం కాకుండా ఉంది. ఇక నాలుగు మాసాల్లో ఆంధ్రప్రదేశ్లో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తెలంగాణ ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ పై తీవ్ర ప్రభావం చూపుతాయన్న భావన ప్రతి ఒక్కరు వ్యక్తమవుతోంది. ఇదిలా ఉండగా కొందరు ప్రాంతీయ పార్టీలు కాకుండా, జాతీయ పార్టీలు గెలవాలన్న భావంలో కూడా ఉన్నారు. కాంగ్రెస్ గాని బిజెపి గాని గెలిస్తేనే బాగుంటుందని అభిప్రాయాన్ని మరికొందరు వ్యక్తం చేస్తున్నారు. అంతే పార్టీల వల్ల ఒరిగేది ఏమీ లేదని కూడా కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. ఇది ఏమైనా తెలంగాణ ఎన్నికల కౌంటింగ్ పై ఆంధ్రలో సర్వత్ర ఆసక్తి గా ఉన్నారు. మరి కొన్ని గంటల్లో తెలంగాణలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందో తేలుతుందన్న భావనలు ప్రతి ఒక్కరు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు.

## 10న మహాసభ జయప్రదం చేయండి

నరసరావుపేట (మేజర్ న్యూస్) నరసరావుపేట ఆర్టీవో కార్యాలయం ఆవరణ లోని సర్వే ఉద్యోగుల సంఘం భవన్ లో జిల్లాలోని అవుట్సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం శనివారం నిర్వహించారు, అనంతరం ఆర్డీవో శేషిరెడ్డికి వినతిపత్రం అందజేశారు,ఈ సమావే శానికి ముఖ్య అతిథులుగా కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు, ఏపీ జెఏసి అమరావతి జిల్లా చైర్మన్ నాగమల్లేశ్వర రావు హాజరయ్యారు. ఏపీ జెఏసి అమరావతి అనుబంధంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 10వ తేదీన విజయవాడ జింఖానా గ్రౌండ్స్, గాంధీనగర్ లో రాష్ట్రస్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రథమ మహాసభ జరుగుతుందని, ఈ మహాసభకు ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ విచ్చేసి జయ ప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్లం సురేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరినీ ఏకం చేసి ఒక సంఘంగా ఏర్పాటు చేయాలని ఏపీ జెఏసి అమరావతి అనుబంధంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ 26 జిల్లాల్లో జిల్లా కమిటీలను పూర్తిచేసి డిసెంబర్ 10వ తేదీన రాష్ట్ర కమిటీ ఎన్నిక జరుగుతున్న కారణంగా అదే రోజు రాష్ట్ర స్థాయి ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాసభ ఏర్పాటు చేసి మహాసభ వేదిక ద్వారా ప్రభుత్వానికి సమస్యలు విన్నవించనున్నట్లు తెలిపారు. మహాసభకు పల్నాడు జిల్లా నుండి అధిక సంఖ్యలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏపీ జెఏసి అమరావతి రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి సిహెచ్ సుశీల, అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కే వీరస్వామి, ప్రధాన కార్యదర్శి వి రాంబాబు, కోశాధికారి వి.పేరయ్య, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు షేక్ మాలిక్ మహమ్మద్, పృథ్వీరాజ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఓట్లు తొలగించడం నీచమైన ప్రక్రియ



ఈపూరు మేజర్న్యూస్: తెలుగుదేశం సానుభూతి పరుల ఓట్లను తొలగించడం నీచమైన ప్రక్రియని జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు అన్నారు. ఓట్ల తొలగింపుపై తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఏవి సుధాకర్ కు పార్టీ నాయకులతో కలిసి ఆయన శనివారం వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో నివాసం ఉంటున్నప్పటికీ ఫారం 7లు పెట్టి ఓట్లు తొలగిస్తున్నారని ఆయన అన్నారు. బి ఏ ఓ లకు, వీఆర్వోలకు అవగాహన లేకపోవడంతో ఓట్లు చేర్పు, తొలగింపుల్లో అస్తవ్యస్తంగా మారింద న్నారు. తెలుగుదేశం వారు ఫారం 6 పెట్టినప్పటికీ ఓట్లు చేర్పులు చేయడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు ఫారం 6 లను పరిశీలించి ఓటు హక్కు కల్పించాలన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో పార్టీ నాయకులు గన్నమనేని వెంకయ్య, తిరుమల శెట్టి బాలయ్య, బొల్లా సుబ్బారావు చాపల రామారావు, శ్రీను,వేణు, వెంకట్రావు ఉన్నారు.